Reg. No. 1118.
బకటిరి
Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.
Editor: S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, FRIDAY, 2-10-42 * No. 170

కాంగ్రెసునాయకులతో రాయబారాలుజరిపి లాభంలేదు!

అందరికి ఆశాభంగము

ప్రభుత్వవైఖరిపై భారతదేశ సేవకసంఘం తీర్మానము

నిజమైన అధికారములను ప్రజల వశపరుప బ్రిటను అంగీకరింపవలెను

ఢిల్లీ, అక్టోబరు 1:—

సర్వెంట్సు ఆఫ్ యిండియా సొసైటీ కార్యసంఘసభ నేడిక్కడ పండితహృదయనాథ కుంజ్రూగారి అధ్యక్షతక్రింద జరిగింది. ఆ సభలో ప్రస్తుతస్థితిని గురించి యీరీతిగా ఒక తీర్మానం చేయబడెను.

"ఇండియాలో యిప్పుడేర్పడిన స్థితి మా సంఘమున కత్యధికమైన ఆందోళనమును కలిగిస్తున్నది. దేశమందంతటా జరుగుతున్న అల్లరులను మేము తీవ్రముగా నిరసిస్తున్నాము. దేశరక్షణకు అత్యావసరమైన రాకపోకల సౌకర్యములను నాశనముచేస్తున్న వారు దేశానికి గొప్ప ద్రోహం చేస్తున్నారు.

అన్నిపార్టీలకు ఆశాభంగము

దొరతనంవా రవలంబిస్తున్న పద్ధతివల్ల యిండియాలో అన్ని పార్టీలవారికిన్ని అధికమైన ఆశాభంగమున్ను ఆగ్రహమున్ను కూడాకలిగాయి. అందువల్లనే రాజకీయములలో మిక్కిలి శోచనీయమైన స్థితి కలిగిందగనుక దీనినిగురించి తమకు కూడా అత్యధికమైన బాధ్యతవున్నదని దొరతనము వారు గుర్తించవలెను. దౌర్జన్యమును అడచివేయవలసినదే గాని యిప్పుడు దొరతనమువారిని దేశీయులను యెదుర్కొనిన యీ సమస్య కేవలము అధికారమును ప్రదర్శించుటవల్లనే తొలగదు. చర్చిలుగారు చేసిన వుపన్యాసమువంటి వుపన్యాసములను చేయుటవల్ల యిదివరకే దేశంలో కలిగిన అపాయ స్థితి యింకా చాలా ప్రమాదకరమే అవుతుంది.

మానసిక పరివర్తనం అవసరము

యుద్ధమును కొనసాగించుటకు దేశంలో అనుకూలమైన వాతావరణం యేర్పడవలెను. అందు నిమిత్తం మానసికమైన మార్పు కలుగవలెను. "ఇండియాకున్న శత్రుదేశాలవారిచే వశపరచుకోబడిన అన్ని దేశములకున్ను స్వాతంత్ర్యము లభించుటకే యీ యుద్ధమునుమిత్రమండలివారు జరుపుకున్నదిగాని యిండియాలో బ్రిటిషువారి ప్రభుత్వాధికారమును స్థిరపరచుటకు జరపడములేదు." అనే గట్టినమ్మకము యిండియాలోని ప్రజల కందరికిన్ని కలిగేలాగు దొరతనమువారు చెయ్యవలెను. ఇండియా దేశమును బ్రిటను దొరతనమునకు లోబడిన దేశముగా యిటుపైని బ్రిటను దొరతనమువారు భావింపకూడదు. ఇండియాలో వెంటనే జాతీయప్రభుత్వము నేర్పరుచుటకు కావలసిన యేర్పాటులు నన్నిటిని చెయ్యవలెను. లండనులో యుద్ధమంత్రివర్గంవారు నిర్ణయించే యుద్ధవిధానమునే యీ దొరతనమువారనుసరిస్తూవుండవలెను యుద్ధమును కొనసాగించుటకుభారతప్రధానేనానియే బాధ్యుడని జాతీయప్రభుత్వమువా రంగీకరించవలెను. భారతప్రభుత్వమునకు సంబంధించిన దేశరక్షణము మొదలైన

(4-వ పేజి చూడుడు)

మరతుపాకీలప్రయోగం

ఇండియాఅధికారులచర్యలను అమెరీ సమర్థించుట

లండన్, అక్టోబరు 1:—

విమానములపైనుండి అల్లరి జనసమూహములపై మరతుపాకీలు కాల్చిన విషయమై సంగతులు తెలిపెదరా? అని నేడు కామన్సులో ఎమెరీగారి నడిగిరి. ఇట్టి పద్ధతులను మానవలెనెనిగూడ పృచ్ఛకులు సూచించిరి.

ఎమెరీ ప్రత్యుత్తరము

ఎమెరీగారీ క్రిందివిధముగా ప్రత్యుత్తరమొసంగిరి.

గతవారము భారతశాసనసభలో గావింపబడియుండిన ప్రకటనకుమించి నేను చెప్పదగిన ముఖ్యవిషయము లేమియు లేవు. ఆ ప్రకటన పత్రికలలో ప్రకటింపబడియేయుండెను. "బీహారులో సెప్టెంబరు 18 తేదీన ఒకవిమానము కూలెను. పైమానికుడు మరణించెను. మిగిలినవారిని జనసమూహములు చంపివేసిరి. యీ ఉదంతము జరిగిన తరువాత విమానములనుండి 5 సార్లు మరతుపాకీలు కాల్చిరి. రైల్వే రాకపోకలకు ఆటంకములు కలుగుటవలననను, విపరీతమైన వరదలవలననను భూమిమీద నేవల రాకపోకలకు అంతరాయము కలిగినప్రాంతములలో జనసమూహములు దుర్మార్గములు చేయకుండ అరికట్టుటకై విమానములుపయోగించుటవసరమయ్యెను" అని భారతశాసనసభలో ప్రభుత్వమువారు ప్రకటన గావించియుండిరి.

ఇండియా ప్రభుత్వమునకు సంపూర్ణమగు తోడ్పాటు

ఇట్టిస్థితిగతులలో దేశములో క్రమప్రభుత్వము నేర్పరుచుటకు ఇండియాప్రభుత్వమువారు గైకొన్న చర్యలను నేను పూర్తిగా సమర్థించుచున్నాను. భారతదేశములో స్థితిగతు లెంత విషమముగా నుండినో ఈ దేశమునందలి ప్రజల కింకను బాగుగా తెలియదు. ఇందువిషయమై రాజప్రతినిధి గైకొనుచర్యలలో జోక్యము కలిగించుకొనుటకు నేను సిద్ధముగాలేను.

ఇండియావిషయమై పార్లమెంటులో చర్చ

రాబోవు సమావేశమునందలి మూడవ దినమున భారతదేశస్థితిగతుల విషయమై చర్చజరుగునని నేడు కామన్సుసభలో సభానాయకుడగు సర్ స్టాఫర్డు క్రిప్సుగారు ప్రకటించిరి.

పార్లమెంటులో అమెరీ ప్రకటన

పండితనెహ్రూ ఇండియాలోనే యెక్కడున్నది చెప్పవీలులేదు

నాయకుల యోగక్షేమాలగురించి పార్లమెంటులో ప్రశ్నలు

లండను, అక్టోబరు 1:—

నేటిదినం కామన్సుసభలో ప్రశ్నోత్తరముల సమయమున కాంగ్రెసు హారితో రాయబారములగురించియు, పండిత నెహ్రూ, ఇతర కాంగ్రెసు నాయకుల యోగక్షేమముల గూర్చి ప్రశ్నలు అడుగబడెను.

జైలులోనున్న కాంగ్రెస్ నాయకులతో రాయబారములు జరుపుటకు సౌకర్యములొసంగవలసిన దని భారతదేశములో పలుకుబడిగల పెద్దలుగాని సంస్థలుగాని యెట్టి విజ్ఞాపనలు గావించిరి? అను ప్రశ్నకు ప్రత్యుత్తరమిచ్చుచు అమెరిగారు ఇట్టి విజ్ఞాపనము లేమియు తనకు చేరియుండ లేదనిరి.

రాయబారములవల్ల ప్రస్తుతము ప్రయోజనము లేదు

లేబర్ పార్టీ సభ్యుడగు సార్జెంటుగారు రాజీకుదుర్చుటకై కాంగ్రెసుతో సంబంధములేని ప్రముఖులు చాలమంది కాంగ్రెస్ నాయకులతో ఉత్తరప్రత్యుత్తరములు జరుపవలెనని హృదయపూర్వకముగా వాంఛించుచున్న సంగతి ఎమెరీగారికి తెలియునా? అని ప్రశ్నించిరి.

ప్రస్తుత సమయమున కాంగ్రెసుసభ్యులతో సంప్రదింపులు జరుపుటవలన రాజీకి అవకాశము కలుగునని తలచుటకు కారణము కనబడదని అమెరిగారు చెప్పిరి.

పండిత నెహ్రూ

పండితజవహర్లాల్ నెహ్రూగారి రిప్పుడెచ్చట నున్నాడు? బయటివారు వ్రాసిన ఉత్తరములు ఆయనకు చేరుటకు వీలున్నదా? అని ఒకప్రశ్న అడుగబడెను.

నెహ్రూగారు తన కుటుంబముతో, కుటుంబవ్యవహారములను గూర్చి ఉత్తరప్రత్యుత్తరములు జరుపుటకు అనుమతి యొసంగబడినది. ఆయన యెచ్చట నున్నది బయటపెట్టుటకు నేను సిద్ధముగా లేను అని అమెరిగారు చెప్పిరి.

పండితనెహ్రూగారు తూర్పు ఆఫ్రికాలోనున్నమాట నిజమేనా అని సారెన్సనుగారు అడిగిరి.

పండితనెహ్రూగారు భారతదేశములోనే యున్నారని అమెరిగారు ప్రత్యుత్తరమిచ్చిరి.

సర్ సుల్తాను అహమ్మదు ప్రకటన

భారతదేశమునందలి పార్టీ లన్నియు కలిసి జాతీయప్రభుత్వమునకై ఒకప్రణాళిక తయారుచేయుచో బ్రిటిషు ప్రభుత్వమువారు దానిని నిరాకరింపజాలరని సర్ సుల్తాను అహమ్మదుగారు గావించియుండిన ప్రకటనవిషయమై ప్రస్తావించుచు ఎమెరీగారిట్లు చెప్పిరి:—

దురదృష్టవశమున, వెంటనేయేర్పడవీలు కాని స్థితి విషయమై సర్ సుల్తాన్ అహమ్మదుగారు ప్రసంగించిరి. జాతీయప్రభుత్వ మేర్పడుట కత్యవసరమని సర్ సుల్తాన్ అహమ్మదు యే మరతులను నిర్వహించిరో ఆ మరతులు బ్రిటిషుప్రభుత్వమువారి విధానమున కనుగుణముగానే యున్నవి. ఈ విధమును అనేకసార్లు బ్రిటిష్ ప్రభుత్వమువారు ప్రకటించియుండిరి. భారతదేశములో నేదైన ఒక జాతీయప్రభుత్వ మేర్పడుచో భారతీయు లందరు కలిసి ఒకరాజ్యాంగ విధానము తయారుచేయువరకు, సదరు జాతీయప్రభుత్వము ప్రస్తుత రాజ్యాంగవిధానము ననుసరించి పార్లమెంటుకు జవాబుదారీగా నుండవలెను.

సాముదాయక జరిమానాలు

గుంటూరు నెల్లూరుజిల్లాగ్రామాలపై విధింపబడుట

మదరాసు, అక్టోబరు 2:—

గుంటూరుజిల్లాలో మర్రిపూడి, పూండ్ల గ్రామాలపై రు. 1200, ఐతేరు, అప్పికట్ల గ్రామాలపై ఒక్కొక్క దానిమీద రు. 300 సాముదాయిక జరిమానాలు విధించబడినట్లు ప్రత్యేక గజిటు ప్రకటన తెలుపుచున్నది.

నెల్లూరుజిల్లాలో వెందోడు, జయంపు, గొట్టికాడు, మన్నూరు గ్రామాలపై ఒక్కొక్కగ్రామానికి రు. 500 జరిమానా విధించబడెను.

చెన్నరాష్ట్రంలో జిల్లాబోర్డుల రద్దు

అల్లూరు పంచాయతీబోర్డు రద్దు

చెన్నపురి, అక్టోబరు 2:—

తిన్నెవెల్లి, రామ్నాడు జిల్లాబోర్డులు, పాళ్యంకోట మున్సిపల్ కౌన్సిలు, తిరునల్వేలి మున్సిపల్ కౌన్సిలు, నెల్లూరి జిల్లాలో అల్లూరి పంచాయతీ బోర్డునూ ప్రభుత్వమువారిచే రద్దుచేయబడినవి.

శ్రీ జి. నరసింహమూర్తిగారు అల్లూరు పంచాయతీబోర్డు స్పెషల్ ఆఫీసరుగ నియమించబడిరి.

దేవకోటపై రూ 1½ లక్షలు జరిమానా

చెన్నపురి, అక్టోబరు 2:—

మద్రాసు ప్రభుత్వమువారిక్రింది ప్రకటన చేయుచున్నారు. రామ్నాడుజిల్లాలో దేవకోటపై రూ 1½ లక్షలు సాముదాయిక జరిమానా విధించబడినది. ఆ చుట్టుపట్ల 18 గ్రామాలపై ఇంకొక 50 వేలు జరిమానా విధించారు.

అవష్టంభన పరిష్కారము

(*)

సి. ఆర్. సూచన

రాజప్రతినిధి చేయవలసిన పని

మద్రాసు, అక్టోబరు 1:—

మదరాసు మాజీ ప్రధాని శ్రీ సి. రాజగోపాలాచారిగారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

కాంగ్రెస్ వెలుపలనున్న భారతీయులు ఒడంబడికకు వచ్చునట్లు తోడ్పడి, ఇట్లు ఒడంబడికకు వచ్చినవారందరు కాంగ్రెసుపై సవాలు చేయవలెనని మాంచెస్టరు గార్డియను పత్రిక గావించిన సూచన నిరుత్సాహము కలిగించుచున్నది. ఎమెరీగారిపైఖరి భారతదేశ చరిత్ర విషయమై ఆయన పల్కు అసత్యములు భారతసమస్యా పరిష్కారమునకు గాని, యుద్ధప్రయత్నమునకుగాని తోడ్పడవు. భారతదేశ స్థితిగతులు చాల ప్రమాదకరముగా నున్నవి. కండ్లు తుడుచుటకు ఎమెరీగారు చెప్పు మాటలవలన మిత్రమండలివారు సంతృప్తి జెందియుండుట ప్రమాదకరము. అప్పుడప్పుడు తుచ్ఛమాపణ పూర్వకముగా ఎమెరీగారు చేయు ప్రసంగములను భారతదేశములో నెవ్వరు లక్ష్యముచేయరు. భారతదేశమునుండి తిరిగి వెళ్లినవారు అమెరికాలో గూడ చాలమంది యుండుటచే, అమెరికాలో ఎమెరీగారి ప్రచారము సార్థకము కాదనియే నా యుద్దేశ్యము.

ప్రధాన సమస్య

యుద్ధమునకు సంబంధించిన ప్రధాన సమస్య యేదనగా, భారతదేశమునందలి రాజకీయ, నైతిక స్థితిగతులను మిత్రమండలివారు యిప్పటివలెనే యుండనిచ్చుట క్షేమమా? ప్రజల ఉదాసీనభావమును, ప్రతికూలభావమును మిత్రత్వముగా మార్చుటవసరమని ఇండియా ప్రభుత్వమువారుగూడ అంగీకరించునుచునే యున్నారు. కాని మానవమాత్రుల కిది దుర్ఘటమని వారనుచున్నారు. మానవకృషి యొక్క పరిమితి విషయమై సివిల్ సర్వీసు వారు చెప్పినది వేదవాక్యముకాదని బ్రిటిష్ పార్లమెంటువారు తెలిసికొనదగుదురు. వీలుకాదుమాట యుద్ధసమయమున యెంతమాత్రము పనికిరాదు. ఇష్టమున్నచో మార్గము కనబడకపోదు. రాజబాటకలదని నేను మనవిచేయుచున్నాను.

(5 వ కాలము చూడుడు)

శ్రీ గాంధీ జయంతి

శ్రీ రాజగోపాలాచారి సందేశము

మద్రాసు, అక్టోబరు 1:—

మాప్రతినిధి సందర్శించగ శ్రీ సి. రాజగోపాలాచారి గారీక్రింది సందేశమునొసంగిరి.

నేడు గాంధీ జయంతియేయగును గాని, ఇదిసంతోషకరమైన దినముకాదు. ఈసమయమున గాంధీగారికష్టములో పాల్గొనలేకపోయిన నాకు సందేశము నిచ్చుట కెట్టి హక్కునూ లేదు. మహాపురుషుల మాటలు, కార్యములు, ఎటులున్ననూ వాటికి ప్రభావముకద్దు. ఋషుల నుడివోలె, మహాత్ముల వాక్యములు కార్యములు, సరియైనవనూ కాకపోయినను చేశమునకు మేలుగనే పరిణమించును. పొరపాటులవల్ల వచ్చిన కష్టముల నెదుర్కొనుటకు మనకు దీర్ఘమైన ఓర్పు అవశ్యకము.

డా॥ బిసెంటుగారి జన్మదినోత్సవం

మదరాసు, అక్టోబర్ 2:—

డా॥ ఆనిబిసెంటుగారి జన్మదినోత్సవం నిన్నసాయంకాలం గోఖలేహాలులో న్యా॥ ఎం. చంద్రశేఖరయ్యరుగారి అధ్యక్షతను జరిగెను. సి. రంగనాథ మొదల్యారుగారు సభ్యులకు స్వాగతమొసంగుచు ఆమె శిలావిగ్రహం సముద్రతీరాన స్థాపించుటకు వీర్పాటులన్నియు యీ సాలాంతంలోగానే జరగాలనిరి:

అధ్యక్షు డుపన్యసించుచు, బిసెంటమ్మ చాల ధైర్యమైత్తనిహృదయం గల స్త్రీ అనియు, మన దేశంయొక్క జ్ఞానాభివృద్ధి చాలవరకు ఆమెవల్లనే కలిగెననియు, ఆమెవంటివారు బ్రిటిషువారు ఇండియనులు మైత్రితోనుండుటకు చాలపాటుబడెననియు, నేటిరోజులలో అట్టివారి అవసరం చాల గలదనియు చెప్పిరి.

శ్రీమతి రుక్మిణీదేవిగారు అందరి యడల ఆదరముగల్గి, సత్యసాధనకై మిసల పాటుబడి, స్వార్థవిరహితమగు దేశసేవచేసిన ఋషి యనియు చెప్పిరి.

భారతదేశం కొరకు మహాశక్తివంతంగా పాటుబడిన డా॥ బెసెంటువంటి వారిపుడుండిన ఎంతో మేలు కలిగేదనియు చెప్పిరి.

డా॥ బెసెంటు ఎంతటి త్యాగానికైన, ఎంతటి అప్రతిష్ఠకైన వెరవక, తాను ధర్మమనితోచినదానికై పోరాడెనని డా॥ అరండేలుగారు తెలిపిరి. కె. సంజీవకామతుగారు వందనము లర్పించుటతో సభ ముగిసెను.

కాంగ్రెసు-లీగు

సంబంధం లేని జాతీయప్రభుత్వం

సావర్కరుగారికి, నీలకంఠదాసుగారి తంతివార్త

కటకు, అక్టోబరు 1:—

భారతఅసెంబ్లీ సభ్యుడైన పండిత నీలకంఠదాసుగారు నేడు మహాసభ అధ్యక్షుడు సావర్కరుగారికి యీలాను తంతివార్తను పంపారు.

"ఇండియాలో వెంటనే సివిలియనుల ప్రభుత్వము తొలగవలెను. దేశంలో అధిక సంఖ్యాకపక్షములతో కూడిన మిశ్రమ మంత్రివర్గములు గాని అల్పసంఖ్యాకసంఘములతో కూడినమిశ్రమ మంత్రివర్గములు గాని ప్రభుత్వము కొనసాగించవలెను. ఈ విషయములో కాంగ్రెసుపార్టీతోను ముస్లిం లీగుపార్టీతోను సంబంధంలేకుండా తక్కిన పార్టీలవారందరున్ను కలసి గట్టి ప్రయత్నమును చెయ్యవలెను. సహాయ నిరాకరణం వల్ల కార్యసాఫల్యము కలుగుతుంది. అహింసవల్ల ప్రజలలో పిరికితనముతోకూడిన దుంపగీడుతనము చాలా అధికమవుతుంది. ఇదివరకే మనదేశీయులకు లభించిన రాజ్యాంగ విధాన సంబంధములైన అధికారములను వదులుకొనుట ఆత్మహత్య చేసుకొనుట వంటిదే. గనక దేశరక్షణలో ప్రజలు పాలొయినింగు పొందగలుగు నిమిత్తము పద్ధతులలో మార్పు యెంతమాత్రమున్ను జరగకూడదు. మహాసభవారు పటిష్ఠములను ఆచరణసాధ్యములను (అయిన రాజకీయపద్ధతులను మళ్లీ అవలంబించవలెను. మహాసభవారిప్పుడు సభలను జరుపుటకున్ను యితర పార్టీలను సమాధానపరుచుటకున్ను ప్రయత్నిస్తున్నారు.

ఈ పద్ధతినే యిదివరకు కాంగ్రెసువారు కూడా అవలంబించారు. ఈ పద్ధతివల్ల మీరు కోరుతున్న ఫలితము కలుగదు. గనక మీ రీపద్ధతిని వదలివేయవలెను. (అ. ప్రె.)

సర్ ఉస్మాన్‌గారికి మద్రాసు సెనేటు యావజ్జీవ సభ్యత్వం

ఢిల్లీ, అక్టోబరు 1:—

ఇప్పుడు రాజప్రతినిధి కార్యసంఘంలో వక సభ్యుడుగా వున్న సర్ మహమ్మదు వుస్మానుగారు మదరాసు విశ్వవిద్యాలయమునకు మిక్కిలి గొప్ప సేవచేసినందున ఈ విశ్వవిద్యాలయము ఛాన్సలరైన మదరాసు గవర్నరు ఉస్మానుగారిని సెనెటులో యావజ్జీవ సభ్యునిగా నియమించారు. (అ. ప్రె.)

అవష్టంభన పరిష్కారము

(7 వ కాలం తరువాయి)

రాజప్రతినిధి చేయవలసిన పని

నైతికబాధ్యత తమమీదనున్నదని పార్లమెంటువారనుచున్నారు. ఈ నైతిక బాధ్యతను పార్లమెంటువారు అమలుచేయవలసియున్నది. రాజప్రతినిధి తనభయమును, పక్షపాతములనువిడనాడి, భారతదేశములో వివిధ మతముల ప్రతినిధులని పేరుగాంచిన పెద్దలను యుద్ధసమయమున తన క్యాబినెట్టుగా నియమింపవలెనని పార్లమెంటువారు ఉత్తరువు చేయవలెను. సైనిక వ్యవహారముల మీద అధికారము బ్రిటిషు మంత్రివర్గమునకే యుండనిండు. క్రిప్సు రాయబారముల సమయమున యింగుకు కాంగ్రెసువా రంగీకరించియే యుండిరి. ఇచ్చిన అధికారమును, బాధ్యతను అంగీకరించుటకు గాని, నిరాకరించుటకుగాని ఖైదులోనున్న వారికవకాశ మొసంగవలెను. ఈ బాధ్యత నువారు వహింతురనియే వెలుపల నున్నమేము నమ్ముచున్నాము. ఎవరైన నిరాకరించుచో రాజప్రతినిధి నాలోచించినమీదట యితరులు వారిస్థానము నాక్రమింతురు. ఇప్పుడు చెప్పుచున్న సాకులన్నియు, యుద్ధానంతర సమస్యలకు సంబంధించినవి. ఈ సమస్యలపై యిప్పుడే నిర్ణయము గావింపమనియు, అవి మిత్రమండలివారి మధ్యవర్తిత్వమునకు పంపబడుననియు ప్రకటింపవచ్చును. వీలుకానిదిగాని, దుర్ఘటమైనదిగాని ఈ సూచనలో నేమియులేదు. ఈ సూచన లంగీకరించుచో భారతదేశంలో స్థితిగతులు పూర్తిగా మారిపోవును. ప్రశ్నలకు ప్రత్యుత్తర మొసంగుటకును పరస్పరసహకారరాజకీయవేత్తలకు నమ్మక మేర్పడునట్లు చేయుటకును నేను సిద్ధముగానున్నాను. ఫలహానిచ్చుటకు తగిన యితర పెద్దలుగూడ సిద్ధముగా నున్నారు. (అ. ప్రె)

నల్లమందు దొంగలు

మద్రాసు, అక్టోబరు 1:—

పెద్దఘరానా మనుష్యులవలె దుస్తులు ధరించినవారిద్దరు సెంట్రలస్టేషనులో బొంబయి ఎక్స్‌ప్రెసు బండి 2 తరగతి పెట్టెలో నుంచి దిగగానే పోలీసువారు వారిని అరెస్టు చేసి వారి పెట్టెలను సోదా చేయగా రూ 8,000 లు కిమ్మతుగల నల్లమందు వారి పెట్టెలలో ఉండెను. వారు పోలీసు వశమందున్నారు. ఉత్తర హిందూస్థానమునుండి వారు రహస్యంగా ఈ నల్లమందును తీసికొని వచ్చిరి.

ఉద్యోగుల మార్పులు

పి. ఎన్. రామస్వామిగారు, బళ్లారి జిల్లా జడ్జి 12 దినములు సెలవొసంగబడిరి

ఎ. ఆర్. నారాయణరావుగారు బెజవాడ, ఎగ్జిక్యుటివు ఇంజనీరు అక్టోబరు 30 నుండి 30 రోజులు శలవొసంగబడిరి.

ఇండియా గవర్నమెంటు

1963-65 సం॥ 3% ఋణము పునర్విక్రయము

1963 - వ సంవత్సరమునకు ముందుకాకుండగను
1965 - వ సంవత్సరముకన్న ఆలస్యముకాకుండగను
తీర్చబడును.

రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా తాలూకు బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు, కాన్పూరు ఆఫీసులలో 1942 అక్టోబరు 3-వ తేదీనుండి నగదుకు దొరకును. దరఖాస్తులు మెయిల్టు బ్యాంకుల ద్వారాగాని రికగ్నైజ్డు బ్రోకరులద్వారా గాని మాత్రమే తీసికొనబడును.

విక్రయపు రేటు గడించినవడ్డీ మినహా, 100-కి రు. 95/-(నామినల్).

జారీచేసెడి ఋణము మొత్తము రు. 15 కోట్లు (నామినల్) చందాలు రు. 15 కోట్లకు దరఖాస్తులు చేరినవెంటనే లిస్టు మూయబడును. ఎటులైనను 1942 అక్టోబరు 15-వ తేదీన వ్యాపారము ముగించు సమయమునకు లిస్టు మూయబడును.

దరఖాస్తుఫారము కాపీలును, నోటిఫికేషను కాపీలను పైన తెల్పిన రిజర్వుబ్యాంకు ఆఫ్ యిండియా ఆఫీసులలో దొరకును.

సీసా 1 కి 12 అణాలు.

WANTED

WANTED MATRICS, NON Matrics for Sub-offices establishment in Madras Presidency. Apply The Indo Finance & Transportation Corporation, Delhi.

ప్రకటన

"తెలుగు యింగ్లీషు చదువుకొని యుండి ఆయిలు యింజనులు గ్యాసు యింజనులు విషయమై సంపూర్ణజ్ఞానము అనుభవముకలిగి వాటిని సమర్థతతో మరమ్మతు చేసి సక్రమముగా నడుపగల డ్రైవరు కావలెను. వివరములతో మాకు వెంటనే దరఖాస్తులు పంపవలెను.

శ్రీ సూర్యనారాయణ స్పిన్నింగు అండ్ వీవింగు మిల్సు, పందలపాక, తూర్పుగోదావరిజిల్లా."

ప్రకటన

ఏషియన్ ఎష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, బొంబాయి.

ఆంధ్రబ్రాంచి: బెజవాడ.

బెజవాడ సబ్‌కోర్టులో O. S. 5/38

వాదులు:—(డిక్రీదార్లు) ది ఏషియన్ ఎష్యూరెన్సు కంపెని లిమిటెడ్, పోర్టు, బొంబాయి.

ప్రతివాదులు:—(జడ్జిమెంటు డెట్టర్సు) (1) శ్రీ దాసు త్రివిక్రమరావు బార్-ఎట్-లా, (2) శ్రీ దాసు శ్రీధరరావు, (3) శ్రీ దాసు పద్మనాభరావుగార్లు వగైరా.

పై దావాలో రాజీనామా డిక్రీ ప్రకారం మాకు 6-10-42 వరకు రావలసిన అసలుబుణము, వడ్డీ షుమారు రు 45,500 దక్కినిలా ఖర్చులు తీర్మానం నిమిత్తం ప్రతివాదులతాలూకు దినువ నమోదుచేసిన స్థిరాస్తులు ది 6-10-42 ఉదయం 11 గంటలకంటె సబ్‌కోర్టువారిచే కోర్టు ఆవరణములో బహిరంగముగ వేలం వేయబడును. కావలసిన వారు పాట పాడుకొనవచ్చును. ఈ ఆస్థులు మంచి విలువగలవిన్ని రాబడిగలవిన్ని అయి యున్నవి. వివరములు కావలసినవారు క్రింద చిరునామాపు వ్రాయగోరెదము.

I. బెజవాడ గవర్నరుపేటలో క్రొత్త మ్యునిసిపల్ వార్డు నెంబరు 21 లో ఉన్న ఆస్థివివరములు.

(1) సినిమాహాలు (లక్ష్మీటాకీస్) 107 × 49 అ॥ కొలతగల జిన్కుషీటు రేకులకప్పు గలిగి మూడువైపుల కాంపౌండు గోడలతో ఉన్నది కాంపౌండుగోడల మధ్య వైశాల్యము షుమారు 1250 చ॥ గజములు. ప్రస్తుతం నెల 1-కి రు 250/-లు అద్దె వచ్చుచున్నది. కోర్టువారి మదింపువిలువ రు. 16,000.

(2) ప్రెస్ బిల్డింగు మేడ. వ్యాపారమునకు, కర్మాగారమునకు ఉపయోగించును. భూమివైశాల్యం షుమారు 280 చ॥ గజములు. కోర్టువారి మదింపువిలువ రు. 4,000.

(3) ప్రస్తుతం వాణిప్రెస్ ఆఫీస్ ఉన్నదిన్ని ప్రతివాదులు కాపురము చేయుచున్న పెంకుటిల్లు మట్టూ ఉన్న ఖాళీస్థలముతో సహా-వైశాల్యం షుమారు 450 చ॥ గజములు. కోర్టువారి మదింపువిలువ రు. 2,000.

(4) రెండంతస్తుల మేడ: ప్రస్తుతం డాక్టరు రంగనాయకమ్మగారు శాపురం ఉన్న మేడ చుట్టూ ఉన్న ఖాళీస్థలముతో సహా. వైశాల్యము షుమారు 575 చ॥ గజములు. కోర్టువారి మదింపువిలువ రు. 8,000/-.

II. బెజవాడ సబ్‌రిజిస్ట్రారువారి యిలాకా గుణదలగ్రామములో ఉన్న భూమి.

క్రొత్త సర్వే నెంబర్లు

				య.కెం.
1.	339-1	లెటరులో	శేరీ మెరక	1-46
	339-2	,,	,,	1-0
	339-3	,,	,,	1-2
	339-4	,,	,,	1-46
	339-5	,,	,,	1-3
	339-6	,,	,,	1-44
	339-7	,,	,,	1-64
	339-8	,,	,,	0-92

మొత్తం యి 9-97 కెట్లు - కోర్టువారి మదింపువిలువ రు. 8000/-

ఈ భూమి బెజవాడనుండి ఏలూరుపోవు రోడ్డుప్రక్కన ఉన్నది. ఇండ్లకు తోటలు, ఉద్యానవనములు పెంచుటకు అనుకూలమైనది.

2. డిటో గ్రామములో క్రొత్త సర్వే నెం. 404/A లో 756 చదరపు గజములు. కోర్టువారి మదింపువిలువ రు. 750.

III గుంటూరుజిల్లా, పొన్నూరు సబ్‌రిజిస్ట్రారువారి యిలాకా తెనాలితాలూకా కొండముది గ్రామములో క్రొత్త సర్వే నెం. 401 లో 1 యకరం 88 సెంట్ల మాగాణి భూమి, ఫలవంతమైనది. కోర్టువారి మదింపు విలువ రు. 1,800.

జనాబ్ మహబూబ్ అలీబేగ్ సాహెబ్, బి. ఎ. బి. యల్. యం. యల్. ఎ; ప్లీడరు, బెజవాడ.

వై. నారాయణరావు, బి.ఏ., బి.కాం., మేనేజరు, ఆంధ్రబ్రాంచి. ఏషియన్ ఎష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్, బెజవాడ.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ భాద్రపద బ॥ నవమి 1942 సం॥ అక్టోబరు 3 శనివారం

శ॥ న తె 5-0 పున రా 2-22 వర్జ్యం ప 1-5 మొ 2-51 కు.

బ॥ దశమి అక్టోబరు 4 ఆదివారం

అ॥ దుర్గాష్టమి పుష్య తె 4-46 వర్జ్యం ప 11-11 మొ 12-57 కు.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ అక్టోబరు 2 తేది శుక్రవారము

మహాత్ముడు

క్రీస్తుశకం పద్దెనిమిదివందలఅరవైతొమ్మిదవసంవత్సరం అక్టోబరునెల రెండవతేది భారతచరిత్రలోనేకాక, ప్రపంచేతిహాసంలో కూడా సువర్ణాక్షరాలతో లిఖించదగిన శుభదినం. అనఘుడు, అకలంక చరిత్రుడు, సాధుసత్తముడు, సద్గుణాలంకృతుడు, భారతభాగ్యవిధాత, లోకోత్తరుడైన మోహన్‌దాస్ కరంచంద్ గాంధి ప్రభవించిన దిన మిది. నాటితో భారతదేశంలోనేగాక, నిఖిల ప్రపంచంలో గూడా నూతనశకం ఆరంభమైంది. గాంధిమహాత్ముడికి నేటితో డెభ్భయిమూడేండ్లు నిండి, డెభ్భయినాలుగో సంవత్సరం ప్రారంభిస్తున్నది. విశ్వవిఖ్యాతుడైన మహాత్ముడి జన్మదినం కాబట్టి నేడు భారతీయులకే గాక, సర్వ ప్రపంచానికూడా పర్వదినం.

ధర్మచ్యుతి కలిగినప్పుడల్లా ధర్మసంస్థాపనార్థం భగవంతుడు మానవరూపంలో అవతరిస్తాడనే నమ్మకం హిందువులలో అనాదినుండీ పాదుకొనేవుంది. కాబట్టి, ఒకానొకప్పుడు రైటు ఆనరబుల్ వి. యస్. శ్రీనివాసశాస్త్రి గారు నుడివినట్టు 'మానవులందరికంటె ఈశ్వరుడికి సమీపస్థుడైన' గాంధి, అవతారపురుషుడే అని భారతీయులనేకులు విశ్వసించటంలో ఆశ్చర్యం లేదు. కాని, రొమేన్ రోలెండు, రెవరెండ్ హోమ్సు మొదలైన సుప్రసిద్ధ పాశ్చాత్యతత్వవేత్తలూ, భావుకులు పలువురు గాంధిని క్రీస్తుయొక్క అవతారతారంగా భావించారంటే గాంధిమహాత్ముని నిజ ప్రభావాన్ని మనం గ్రహించవచ్చు.

ఆధునిక భారత నిర్మాతలలో మహాత్ముని మించినవారు లేరు. సాధుసత్తముడుగ, సంఘ సంస్కర్తగ, మత స్థాపకుడుగ, రాజ్యాంగ వేత్తగ, గాంధీ నిపలువురు పలువిధాలుగా భావించేవారున్నారు. ఇందుకు ఆధారం లేకపోలేదు. ఇన్ని శాఖలలోను గాంధీజీ విశిష్టమైన సేవలు చేసినవాడే. కాని, వీటి అన్నిటికంటె కూడా మానవమాత్రుడుగా, గాంధి మనలను ఎక్కువ ఆకర్షిస్తాడు. మానవుడి మహనీయత, మానవుడి మహదాశయం, మానవుడి మహదౌదార్యం, మానవుడి మహోత్కృష్టత యావత్తూ గాంధిలో మూర్తీభవించినవి. మానవ దౌర్బల్యాన్ని, మానవ దుఃఖాన్ని, మానవుని అసమగ్రతను గాంధి తెలుసుకున్నట్టు మరెవ్వరూ తెలుకోలేదు. ఐనా, మానవమాత్రు డందుకోగలిగిన ఉన్నతోన్నత శిఖరాన్ని గాంధి అందుకున్నాడు. మానవమాత్రుడు సాధించగల పరిపూర్ణతను గాంధి ఒక్కడే సాధించాడు. కాబట్టి గాంధి విశ్వమానవుడు. మానవుల కెల్ల ఉత్తముడు.

ఈ విశ్వమాన్యతను గాంధి ఎట్లా గణించాడు? స్వార్థపరిత్యాగమే గాంధిజీ విజయరహస్యం. ఇదే గాంధిజీ లోకానికి ప్రసాదించిన మహోపదేశం. ఈ యుపదేశామృతంవల్లనే గాంధి నూతనమతప్రతిష్ఠాపకు డైనాడు. దీనితో మానవేతిహాసంలో నూతనాధ్యాయం ప్రారంభమైంది. మహాత్ము డాదేశించే సత్య, అహింసా సూత్రాలు మానవకోటికి కొత్తలు కావు. కాని, మానవుడిదైనందిన జీవితంలో, జీవితంయొక్క వివిధ శాఖల్లో, వివిధావస్థలలో గాంధి మహాత్ముడివలె ఈ సిద్ధాంతాలను సమన్వయించి, అనుష్ఠేయాలుగా చేసినవారులేరు. అందుకనే గాంధిజికి మతంగాని, రాజకీయం గాని, ఆర్థికంగాని, సాంఘికంగాని, జీవితం యావత్తూ ఒకటేగాని భిన్నంకాదు.

గాంధిజీకి జీవితం ఒక తపశ్చర్య. గాంధిజీ భావనలో సాధనమూ, సంసిద్ధీ ఈ రెంటికీ భేదం లేదు. అందుచేతనే గాంధిజీ భాషాకోశంలో నిరాశా, నిస్పృహ, అసంబద్ధత, అపజయం అనే మాటలకు తావులేదు. ఈ సూక్ష్మాన్ని గ్రహించలేనివారు గాంధిజీ ఉపదేశాల్లో అసంబద్ధతలనూ, గాంధిజీ కార్యక్రమంలో అపజయాలనూ లెక్కిస్తూ వుంటారు. ఐతే, గాంధితత్వం ఏమిటో తెలియచెప్పటానికి గాంధిజీకంటె ప్రామాణికులు లేరు. అనేకవిధాల గాంధిని పోలినవాడూ, గాంధిజీకి ఆదర్శకుడూ అయిన టాల్‌స్టాయినిగురించి గాంధిజీ చెప్పినమాటలే అక్షరాలా గాంధికికూడ వర్తిస్తవి. టాల్‌స్టాయి సిద్ధాంతాలను గురించి మహాత్ముడిట్లా రాశాడు.

"టాల్‌స్టాయి సిద్ధాంతాలలోని అసంబద్ధాలు, అన్యోన్యవైరుధ్యాలూ పైకి అట్లా కనిపించేవేగాని నిజమైనవిమాత్రం కావు. సర్వదాఅభివృద్ధి చెందుతూ వుండటం జీవితధర్మం. తనవిశ్వాసాలు ఒకదానికొకటి సంబద్ధంగా కనిపించవలెననే వుద్దేశంతో వాటిని పట్టుకుని వేలాడే వ్యక్తి తప్పతో పనుబడతాడు. టాల్‌స్టాయిలో కనిపించే అసంబద్ధాలు అతనిలో కలిగిన అభివృద్ధికి చిహ్నం; అతడి సత్యనిరతికి నిదర్శనం. తన సిద్ధాంతాలను అధిగమించి అభివృద్ధి చెందుతూ వుండేవాడు కాబట్టి అతనిలో మనకు అసంబద్ధత కనిపించేది."

టాల్‌స్టాయియొక్క 'అపజయాలను' గురించి కూడా మహాత్ముడిట్లా అన్నాడు.

"టాల్‌స్టాయి అపజయాలు బహిరంగమైనవి. అతని సంఘర్షణలూ, అతని విజయాలు అంతరంగికమైనవి. అపజయాలు మాత్రమే ప్రపంచానికి తెలుసును. విజయాలు తెలియవు. ఓటమిలో కూడా టాల్‌స్టాయి యొక్క గొప్పతనం వెల్లడి అవుతుంది. అతని అపజయాలు అతని ఆదర్శాల విజయాన్నేగాని నిరర్థకతను సూచింపవు."

ఇందు ప్రతి అక్షరమూ మహాత్ముడికి అన్వయిస్తుంది. కాబట్టే, టాల్‌స్టాయి, గాంధీలవంటి ఉత్తమ సాధకులకు గెలుపోటములు లేవు.

"Lead Kindly Light...
I dont seek the distant secne;
One step is enough for me"

"నన్ను అంధకారంనుంచి వెలుగులోకి చేర్చుము.....మారంలోవుండే దృశ్యాన్ని నేను చూడగోరను; ఒక్క అడుగు ముందుకు వేస్తే చాలును."

ఇదే ఈ మహనీయుల తత్వము.

గాంధి తాను దరిద్రనారాయణుని ప్రతినిధినని పెక్కుసార్లు చాటి చెప్పుకున్నాడు. ఆ గర్భ శ్రీమంతుడైనా, వందలవేలు ఆర్జించగలిగినా, స్వయంగా దారిద్ర్యాన్ని వరించాడు. అంతమాత్రం చేత ధనికులన్న గాంధికి ద్వేషం లేదు. ఆకటిచిచ్చుతో ఒక్కడు అలమటించినప్పటికీ గాంధి సహించలేడు. అట్లాగే కళలంటేనూ, కవిత్వమంటేనూ గాంధికి అభిమానం లేదనే వారున్నారు. రవీంద్ర కవీంద్రుడికి గాంధియిచ్చిన సమాధానంవల్ల గాంధి అంతరంగ మెట్టిదో బోధపడగలదు. పుష్పముల సౌందర్యానికీ, బాలాల చక్కదనానికీ గాంధిజీ తన జీవితంలో తావులేకుండా చేసుకున్నాడని ఒకప్పుడు రవీంద్రుడన్న మాటలకు గాంధిజీ ఇట్లా సమాధానం యిచ్చాడు.

"రుగ్మతచే బాధపడే రోగులను పాటలతో రక్షించటం అసంభవ కార్యమని నేను తెలుసుకున్నాను. కూటికిలేని వారికి కావలసిన దొక్క టే పాట—ఆకటిని బాపగల ఆహారం."

అలాంటి టాగోరు కవిచంద్రుడే, గాంధిని తుదకు 'జీవన్ముక్తుడు'గా వేర్కొన్నాడు. భారత ప్రజా సామాన్యం యొక్క హృదయాన్ని గ్రహించ గలిగినవాడు గాంధి వొక్కడే. అందుచేతనే యానచ్చారతమూ గాంధిని మకుటవిహీనుడైన మహీపతిగా స్వీకరిస్తుంది. ఒక్కమాటలో చెప్పవలెనంటే గాంధి మహాత్ముడే భారత దేశం. భారతదేశమే గాంధిమహాత్ముడు.

భారతదేశాన్నే గాక, నేడు సర్వ ప్రపంచాన్నీ ఆవరించివుండే ఈ అంధకారంలోనుంచి, ఈ హింసాపరాయణత్వం నుంచి, ఈ సంహారక మహాసంరంభంనుంచి మానవజాతిని తరింపచేయవలసిన వారు గాంధీమహాత్ముని వంటి పురుషోత్తములే అనటం నిస్సందియం.

"అసతో మా సద్గమయా
తమసోమా జ్యోతిర్గమయా,
మృత్యోర్మా మృతంగమయా"

డాన్‌తీరమున రష్యనుల విజృంభణము

జర్మను రక్షణలను భేదించిరి

స్టాలిన్గ్రాడులో యుద్ధము ఫలితము తేలుస్థితికి వచ్చినది

లండను, అక్టోబరు 2:—

స్టాలినుగ్రాడు నగరములో 3 లక్షలమంది శత్రుసైనికులు పోరుచున్నారు. ఇచ్చట యుద్ధఫలితము తేలుస్థితి ఆసన్నమైనదని బ్రిటిషుప్రముఖులు చెప్పుచున్నారు.

స్టాకుహోం, అక్టోబరు 1:— స్టాలిన్గ్రాడున కుత్తరమున కొంతదూరమున డాన్ నదీతీరమువద్ద గొప్పయుద్ధము సాగుచున్నది.

డాన్‌తీరము

జర్మను రక్షణలను రష్యనులు భేదించిరి. క్లెట్స్కాయా ప్రదేశంలో డాన్ పడమటితీరమువెంబడి గా కొన్ని రష్యనుసేనలు పురోగమనము ప్రారంభించెను. డాన్‌తూర్పు తీరమున శత్రుసేనలను దక్షిణముగా కొంతదూరమునకుతరిమి డాన్‌మీదుగావచ్చు శత్రుసప్లయిలన్నుర్రష్యనులు అరికట్టుచున్నారని రాయిటరు ప్రత్యేకవిలేఖరి వృత్తాంతములో కలదు.

స్టాలిన్గ్రాడున కుత్తరమున

మాస్కో, అక్టోబరు 1:—

స్టాలిన్గ్రాడునగర ఉత్తర భాగమునకు వెళుచున్న పైన్యము నగరమువంకకు త్రోసికొనివచ్చుచుండగా, అడ్డుపెట్టుటకు గాను జర్మనులు టాంకు సముదాయములో తిరుగుదాడులు సాగించిరి కాని అవి ప్రయోజనకరము కాలేదు. ఇచ్చటి రష్యనుసేన నగరములోనున్న రష్యనులను సేనను కలసికొనుచో శత్రువుకు కష్టమగు స్థితి ఏర్పడును. అట్లు జరుగకుండు నిమిత్తము ఇచ్చట పోయిన స్థలములను రాబట్టుకొనుట శత్రువు అనేక ప్రయత్నములు చేసెను. అవియన్నియు వ్యర్థమగుట రష్యనుల పట్టుదలకు గొప్పనిదర్శనము. వారి టాంకు సమూహముల నెదుర్కొనుటకు శత్రువు తన ఫిరంగుల సముదాయముపైననే ఆధారపడియున్నాడు. ఈ ఫిరంగులను అవసరమైనపుడు అతిత్వరితముగా ఒక చోటనుండి ఒక చోటికి మార్చుటకు తగిన ఏర్పాట్లుచేసియుంచెను. గనుక ఏవైపు నుండి వచ్చినను రష్యనుసేనను నిలువరించ వచ్చునని జర్మనుల యోచన. జర్మనులు రెండు పటాలములను పోగొట్టుకొని కూడ ఒక కొండను నిలుపుకొన జాలకపోయిరి. ఒక గ్రామమును ఆ విధముగానే కోల్పోయిరి. మొత్తం సుమారు వెయ్యిమంది సైనికుల సైనను నష్టపరచుకొని యుందురు.

స్టాలిన్గ్రాడుకు దక్షిణమున

నగరములోనున్న శత్రు సేనలలోకొన్నిటిని బయటికి ఆకర్షించుటకైస్టాలిన్గ్రాడుకు దక్షిణమున యుద్ధము ప్రారంభించిన రష్యనులు విశేషముగా పర్యాక మించుచున్నారు. వారిదే పైచేయిగా నున్నది.

నగరములో

విచీ, అక్టోబరు 2:—

స్టాలిన్గ్రాడు నగరములో యుద్ధముపక్వదశకు వచ్చినదనియు ఎక్కువ కాలము ఫలితము అనిశ్చితముగా నుండదనియు విచీ రేడియో చెప్పెను.

లండను, అక్టోబరు 2— లండనులోని బ్రిటిషుప్రముఖులుకూడా ఈలాగే అభిప్రాయపడుచున్నారు.

మాస్కో, అక్టోబరు 2:— రెడ్‌స్టార్ అను రష్యను పత్రికకూడా ఆవిధంగానే వ్రాసినది.

మాస్కో, అక్టోబరు 2:— నగరములో ఉత్తర భాగముయొక్క తూర్పు ప్రదేశమున ఫ్యాక్టరీలున్నస్థలములో శత్రుసేనలు ముందుకు చొచ్చినవి. కార్మికులు నివసించు స్థలముమీదను వాల్గానదిని దాటుటకు వీలైనచోట్లమీదను శత్రువిమానములు బాంబులు వర్షించుచున్నవి. రష్యను ప్రతిఘటనను నెట్లయినను ధ్వంసముచేసి వీటిని పట్టుకొనుట జర్మనుల దృఢసంకల్పము.

నగర ఉత్తరభాగములో పడమటి ప్రదేశములో లెక్కగా రోజూ కొన్నిగజముల చొప్పున అతికష్టముమీద శత్రువు ముందుకు రాగలుగుచున్నాడు. ఒకవిధిలో రెండుఇళ్లను శత్రువు పోగొట్టుకొనెను. ఇక్కడ శత్రు నష్టము విపరీతము. రెండురష్యను కాల్బల డివిజనులు ఒకటాంకు డివిజను క్రొత్తగా వచ్చినవి.

స్టాలిన్‌ప్రత్యేకసందేశము

స్టాలిన్గ్రాడునగర రక్షకులకు స్టాలిను ప్రత్యేక సందేశము పంపెను. నగరమును జర్మనులు సమీపించునపుడు ఇట్టి సందేశమునే పంపెను. ఇప్పటి సందేశములో యెట్లయిననను రష్యనుసేనలు నిలువబడి పోరవలెనని కలదు. స్టాలిన్గ్రాడును లక్ష్యముగానుంచుకొని శత్రువు యుద్ధము ప్రారంభించి 2 నెలలు అఖుర్లైనవి. 3 వ నెల మొదలైనది. రెడ్ స్టార్ పత్రిక రష్యనుసేనల నిట్లు ప్రోత్సహించెను:—"స్టాలిన్గ్రాడురక్షణ కష్టమైన కార్యమయ్యును దానిని నిర్వహించి తీరవలెను. శత్రువు నెట్లయినను తరిమివేయవలెను. అంతకన్న వేరే మార్గములేదు."

మాస్కో రంగం

రెజెవ్‌లో రష్యనుల ప్రవేశం

లండను, అక్టోబరు 2:— మాస్కోరంగంలో రెజెవ్ పట్టణ సరిహద్దులో కొన్ని రష్యను సేనలు ప్రవేశం పగలిగినట్లును జర్మనులు చేతనైనంతవరకు ప్రతిఘటించుచున్నట్లును విచీరేకియో ప్రకటించెను.

కాకసస్ రంగం

మాస్కో, అక్టోబరు 1:— కాకసస్‌తూర్పుభాగంలో జర్మనులు టాంకులతో ముందుకు వచ్చిరి కాని రష్యనుల ధాటి కాగలేక బయలు దేరిన స్థలములకు తిరిగి చేరుకొనిరి. 2 రోజులలో 1500 మందిని కోల్పోయిరి.

కాకసస్ పడమటిభాగంలో నవరాసిస్కుకు దక్షిణమున ఒక రుమేనియను తుపాకి సైనికదళము చెల్లాచెదరైననుఇంకొక చోట శత్రువు రష్యను సేనలలో కొద్దిగా సందుచేసికొనెను.

వెట్రోలు చేజిక్కునను ఆశ శత్రువుకు లేదు

స్టాకుహోం, అక్టోబరు 2:— కాకసస్‌పెట్రోలు ఈ సంవత్సరము వశము చేసికొన గలము అని ఉవ్విళ్లూరిన జర్మను విప్పుడు ఆ ఆశనువదలుకొనినట్లున్నది. జర్మనీలో మోటారుబస్సులకు పెట్రోలుకు బదులు బొగ్గువాడవలెనని జర్మను మంత్రి ఉత్తరువు చేసెను.

మనాసిబ్ వద్ద బ్రిటిష్ విజయం

టొబ్రూకువై విమానదాడి

మధ్యరంగంలో బ్రిటిష్ సేనల పురోగమనం

కైరో, అక్టోంబర్ 2:— ఈజిప్టులోని మధ్యరంగంలో! బ్రిటిషువారి 8 వ సైన్యం ముందుకు చొచ్చుకొనిపోయి నిన్న పగలు మనాసిబుప్రాంతమును ఆక్రమించెను. జర్మనుసైన్యాలు వెనుకకు తరిమివేయబడెను. ఆనాడు ఉదయం ఉభయసేనలకు పరస్పర ఫిరంగియుద్ధం జరిగెను. అటుపిమ్మట బ్రిటిషుసేనలు ముందుకు దండెత్తి వెళ్లెను.

ఇటలీ ప్రకటన

రోము, అక్టోబరు 1:— ఇటలీప్రభుత్వ మిట్లు ప్రకటించెను:— బ్రిటిషు కాల్బలము సాయుధ మోటారు శకట శ్రేణితో నిన్న ఉదయం యీజిప్టు యుద్ధరంగంలోని దక్షిణభాగంలో ఉన్న ఇటాలియను సైనిక స్థావరములపై దండెత్తెను.

టొబ్రూకువై విమానదాడి

టొబ్రూకు మీదను బెంగాజీమీదను విమానబాంబులను నిత్యవిధిగా బ్రిటిషు విమానాలు సాగించుచునేయున్నవి.

టొబ్రూకు రేవులోని నావలపై నిన్నను బాంబులు వేయబడెను. ఒక నావకు సూటిగా దెబ్బతగిలెను. మరొక నావకుకూడా అదేరీతిగా బాంబు తగిలెను. రేవు బయటనున్న నావ కొకదానికి బాంబుదెబ్బతగిలెను. సోలంమీదను ఘూకామీదను సిద్దీ హానీషుమీదను కూడా విమానదాడి జరిగెను. మట్రూ వద్ద రెండు బ్రిటిష్ పోరాటవిమానాలు 4 శత్రు బాంబర్లతో పోరాడెను. వానిలో మూడు పడగొట్టబడెను. ఈ విమానదాడులలో రెండు బ్రిటిషువిమానాలు తిరిగిరాలేదు.

నోటీసు

మద్రాసు స్మాల్‌కాజుకోర్టు

పాపరుసూటు నెం. 1885/42

వాదులు: ఎలిసియన్ కంపెనీ, లిమిటెడ్. యెదిరి

ప్రతివాది: యస్. సీతారామస్వామి.

ప్రతివాదికి యిందుమూలముగా తెలియజేయునదేమనగా వాదులు తమకు రావలసిన రు. 659/-లు ఖర్చులతో సహా రాబట్టుకొనే నిమిత్తమై దాఖలుచేసిన దావా చీఫ్ జడ్జిగారి యెదుట విచారణకై ది 16-10-1942 వ తేదీ వాయిదా వేయబడినది.

రామానుజం & వెంకటశేషయ్య, వాదుల తరపు అడ్వకేట్లు.

నోటీసు

సోంపేట డి॥ మునసఫు కోర్టులో Sc. 139/40, S. E. P. 348/41.

వాదులు:—కిల్లంశెట్టి రాజారావు వగైరాలు.

ప్రతివాది:— P. వెంకటరమణయ్య.

త్రీస్పు ఋణస్థుడయిన P. వెంకటరమణయ్య అనువారికి తెలియచేసినది యేమనగా:—పైగా చెప్పబడిన వ్యాజ్యములో డిక్రీని పొందినవారుఅయిన కిల్లంశెట్టి రాజారావు వగైరాలు మందసా యెస్టేటులోని మీతాలూకు arrears of salary జప్తు చేయించినారు. సదరు జప్తుకాబడ్డ ఆస్తియొక్క విక్రయమునకుగాను మనవి చేసుకొన్నారు. గనుక విక్రయప్రకటనయొక్క షరతులను నిర్ణయించుటకుగాను 1942 సం॥ అక్టోబరు తే 10 దీ శుక్రవారమునాడు యీ దరి యీ దుమూలంగా తెలుపబడుచున్నది. యేదైనా ఆక్షేపణ యున్నయెడల సదరు తేదీని ఉదయం 10 గంటలకు స్వయంగాగాని, ప్లీడరుగారి ద్వారాగాని హాజరయి తెలియపర్చుకోవలెను.

కె. వెంకటరావుపంతులు, వాదులయొక్క ప్లీడరు.

టెండరులు

మద్రాసు కార్పొరేషను

చింతాద్రిపేట అయ్యముదలివీధి, యందలి మధ్యాహ్న భోజనపు సెంటరుకు షుమారు ది 12-10-42 నుండి 31-3-43 వరకు కూరగాయలు సరఫరాచేయుటకు టెండర్లు మద్రాసు కార్పొరేషను కమిషనరుగారిచే ది 8-10-42 సాయంత్రం 3 గంటలవరకును తీసికొనబడును.

ప్రతి టెండరును అందుకొర కేర్పడియున్న ఫారములో నుండవలెను. రు. 100 లు కార్పొరేషను ట్రెజరీలో చెల్లించి సదరు రసీదు చేర్చి టెండరు - పంపవలెను. సగటుగాని కలెక్టీవ్‌గాని చెక్కులుగాని ఎప్పుడును తీసికొనబడవు.

ఏ టెండరునుగాని, అన్ని టెండర్లనుగాని నిరాకరించుట కధికారముంచుకొనబడినది. కమిషనరుగారు అవసరమని తలచిన రీతిని కంట్రాక్టు పూర్తిగా పరిగణింపబడును లేదా భాగములుగా చేయబడును. టెండరు పరిష్కారము చేయబడక పూర్వమే టెండరుదారు తన టెండరును ఉపసంహరించుకొనినయెడల అతని ఎర్నెస్టు డిపాజిటు కార్పొరేషను పరమైపోవును. టెండరు, షెడ్యూలు మొదలగు ఫారములు కాపీ 1-కి రు. 3 చెల్లించి మద్రాసు కార్పొరేషన్ ఎడ్యుకేషనల్ ఆఫీసరుగారి వద్దనుంచి పొందవచ్చును.

ఏ ఇతర వివరములయినను మద్రాసు కార్పొరేషన్ ఎడ్యుకేషనల్ ఆఫీసరుగారి వద్ద నుంచి పొందవచ్చును.

రిప్పన్‌బిల్డింగ్సు, మద్రాసు 29-9-1942. } బి. పుల్లారెడ్డి, కమిషనరు.

బర్మాప్రభుత్వము

రైల్వే డిపార్టుమెంటు

బర్మా రైల్వేలపై క్లెయిములు

ఇందుమూలంగా తెలియజేయునదేమనగా, బర్మా ఖాళీచేయక పూర్వము బర్మా రైల్వేలకు, సరఫరాచేసిన సరకులకు, చేసినపనికి, చేసిన సర్వీసులకు, లేక స్వంతదారుని పూచీపై గాకుండా రవాణాచేసిన కోచింగు కారేజికి, లేక సుడ్సు ట్రాఫిక్కుకు సంబంధించిన బిల్లులు చెల్లింపబడక ఎవరికైన వ్యక్తులకు గాని ఫరములకు గాని కంట్రాక్టర్లకు గాని బాకీ యున్నయెడల సదరు క్లెయిములన్నియు 1942 సం॥ అక్టోబరు 31-వ తేదీ లోపుగా బర్మా రైల్వే అకౌంట్ల కంట్రోలరు, టెలిగ్రాఫ్ బిల్డింగు, సిమ్లాకు, దాఖలు చేసుకొనవలెను.

2 ప్రతి క్లెయిముతో, సాధ్యమైనంతవర్కుకు, ఒరిజనల్సు, లేక బిల్లుల డూప్లికేటు కాపీలు, పర్చేజి ఆర్డర్లు, డెలివరీ నోట్సు, సరకులు, పార్సిలు, లేక లగేజి రసీదులు, బిల్సు ఆఫ్ లేడింగ్, అగ్రిమెంటులు జతపర్చవలెను.

3. ఇదివరకే క్లెయిములు దాఖలుచేసుకుని, అవి అందినట్లు రశీదులు వచ్చిన వారు తిరిగి దాఖలు చేసుకొన నక్కరలేదు.

సిమ్లా 22-9-1942 } సెక్రెటరీ, బర్మా ప్రభుత్వము, రైల్వేశాఖ, సిమ్లా.

జీవితం ఆనందమయ్యమైనది—
జీవితం వికాసవంతమైనది—

ఆవిధంగానే

ముంతాజ్ శాంతి

బాంబేటాకీస్ వారి

బసంత్

చిత్రములో

స్టార్‌టాకీస్



1942 అక్టోబరు 9 శుక్రవారం నుంచి

రోజు 3 ఆటలు

కాశ్మీర్
అన్నివిధములగు దగ్గులు, ఉబ్బసము, ఆయాసము మొదలగు అన్ని శ్లేష్మవ్యాధులకు అమోఘముగ పనిచేయును.
అన్నిచోట్ల దొరకును.
క్షీరసముద్రం ఫార్మసీ, రాజమండ్రి.

యూరపుదేశపు శాస్త్రజ్ఞుల గొప్ప పరిశోధన
వి. యం. ఆపరేటస్
పది క్షణములలో ఉక్కువంటి సత్తువ చేకూరును. యీ వి. యం. ఆపరేటస్‌ను ధరించినచో రక్తనాళములు పది క్షణములలో చక్కబడును. కొలది రోజులలోనే బలము చేకూర్చును. యూరపులో వేలకొలది జనులు తమ జవసత్తువలను తిరిగి పొంది, జీవితమును ఆనందముగ గడుపుచుండిరి. అపాయకరమైన ఔషధములను సేవించి యింకను నిస్సత్తువచే బాధపడుచుండిన యీ వి. యం. ఆపరేటస్‌ను తుదిసారి వాడియాడుడు. ప్రశస్తమైన, యూరపులో చేయబడిన ఆపరేటస్ రు. 9/- (10 సం॥ములు గ్యారంటీ) రెండవరకము రు. 7/-(పోస్టేజి అదనము.) ఉత్తర ప్రత్యుత్తరము లన్నియు రహస్యముగా నుంచబడును. d (2-94)
UNIVERSAL TRADING AGENCY (A. P. M.) AMRITSAR.

ఈశ్వర్స్
గనోక్వెల్ — అన్ని సెగలను తగ్గించును. 24 గంటలలో గుణము. పత్యం లేదు.
రత్నపురుషలేహ్యం — నూరుసంవత్సరములనుండి ప్రసిద్ధికెక్కినది. బలము, రక్తము, వీర్యవృద్ధి చేయును.
నకలు మందులు చూచి మోసపోకుడు.
"ఈశ్వర్స్" మరువకుడు. అన్నిషాపులలో దొరకును.
ఈశ్వర ఫార్మసీ. పి. బి. 127. మద్రాసు.

జీవిత భీమాకొరకు ప్రూడెన్షియల్
ప్రూడెన్షియల్ ఎస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్
(ఇంగ్లండునందు స్థాపింపబడినది)
ప్రిన్సిపల్ ఏజంట్సు: మెసర్సు. గిలాండర్స్ ఆర్బుత్నాట్ అండ్ కంపెనీ
17, నాట్టు తీక్ రోడ్డు. మద్రాసు
PAK 30 TC.

మిడ్నపూరు అల్లరులు - పోలీసు కాల్పులు

—:(:)—

అహమ్మదాబాదు మ్యునిసిపలు ఆఫీసర్లకు శిక్షలు

ఉత్తర హిందూస్థానం పరిస్థితులు

అహమ్మదాబాదు, అక్టోబరు 1:— అహమ్మదాబాదు మ్యునిసిపాలిటీని రద్దు చేసిం తరువాత యెనిమిదిమంది ఆఫీసర్లు పని మానినందుకు ఎసక్ మలుసర్వీసెసు మెయింటి నెన్సు ఆర్డి నెన్సు క్రింద ఒక్కొక్కరికి ఆరు మాసములు కఠినశిక్షను 250/ రూ॥ల జరిమానాను అదిచెల్లించకున్న మరో మూడు నెలలు శిక్షను విధించుచు నేడు తీర్పుచెప్పబడెను. పజ్జిగారు తీర్పులో యీవిధంగా ఆఫీసర్లే పనిమాని పరిపాలన స్తంభించేటట్లు చేయటం జల్లా యితరులకు బుద్ధివచ్చేటట్లు తగ్గశిక్ష వేయుచున్నట్లు చెప్పిరి.

జిల్లా మేజస్ట్రేటు గారొక ప్రకటన జేయుచు అహమ్మదాబాదు మ్యునిసిపాలిటీని ఆరుమాసములు రద్దుచేయుటలో ఉద్దేశము యీలోగా మ్యునిసిపలు సభ్యులు నిష్ణలోద్యమంనుంచి వైదొలగ తారేమో మాదామనిన్ని, అటువంటి వారిచేతిలో మ్యునిసిపాలిటీ నుంచరనిన్ని, అవసరమైనంత కాలం రద్దుగానే ఉండునని న్ని తెల్పిరి.

అహమ్మదాబాదు రైలుస్టేషనులో రెండోక్లాసు బండికి నిప్పుబెట్ట ప్రయత్నించిన నేరంమీద తొమ్మిదినెలల కఠినశిక్ష రెండు నందులు జరిమానా అది చెల్లించకపోతే మరి మూడు మాసాలు శిక్షవిధించిరి.

కంకరియా పోస్టాఫీసుమీదబడి అక్కడ వస్తువులు నాశము జేసినట్లు తెలిసినది. కలుపూరులో ఉత్తరాల పెట్టెకు నిప్పుబెట్ట ప్రయత్నించినట్లు తెలిసినది.

దాదరు రైలుస్టేషనువద్ద ప్రేలుడు

బొంబయి, అక్టోబర్ 1:— నిన్నరాత్రి 10 గంటలకు దాదరు రైలుస్టేషనువద్ద ప్రేలుడు జరిగెను. పోలీసువారు తరువాతచూడగా ఎలెక్ట్రిక పోస్టువద్ద బాటరీ గొట్టంలో చిచ్చువస్తువులు పెట్టి ఉన్నట్లు కనబడెను. నష్టమేమి కలుగలేదు. ఎవరికిన్ని గాయాలు తగలలేదు.

సిడెన్హాము కాలేజి అధికారులు నేడు కాలేజిలో చిచ్చువస్తువున్న ఒక పాకెటును పోలీసువారి కొప్పగించిరి. ఇండియా డిఫెన్సు రూల్సుకింద తొమ్మిదిమంది విద్యార్థులను నేడు అరెస్టుచేసిరి. తూర్పు ఖాందేష్ జిల్లా జమ్మెరు తాలూకా షెండుర్ని గ్రామంమీదవేసిన సామూహిక జరిమానాను షెడ్యూలు తరగతులవారు చెల్లించనక్కరలేదని ప్రభుత్వప్రకటనలో గలదు.

బొంబాయి ప్రభుత్వంవారు మల్వాను మ్యునిసిపాలిటీని అక్టోబరు 2 నుంచి 6 మాసములు రద్దుచేసిరి. 21 మంది కౌన్సిలర్లలోను 14 మంది ప్రెసిడెంటు వైసు ప్రెసిడెంటుగూడా రాజీనామా పెట్టటంచేతను, ఒకరిని ఇండియా డిఫెన్సు రూల్సుక్రింద అరెస్టు చేసినందువల్లను ఆర్థరతో పరిపాలన అసంభవమని రద్దుచేసినట్లు ప్రభుత్వప్రకటనలో గలదు.

నాసిక మ్యునిసిపలు కౌన్సిలర్ల రాజీనామా

నాసిక, అక్టోబరు 1:— నాసిక మ్యునిసిపాలిటీ కాంగ్రెసు కౌన్సిలర్లు మరికొందరు రాజీనామాల నిచ్చిరి.

పూనాలో అరెస్టులు

పూనా, అక్టోబరు 1:— పోలీసువారు ఇండియా డిఫెన్సు రూల్సు 129 సెక్షను క్రింద యిద్దరను అరెస్టుచేసిరి. రెండుచోట్ల సోదాను జేసిరి. ఆక్షేపణీయమైందేమిన్ని దొరకలేదు.

కరదాలో 2 స్కూళ్ల భవనాలను తగలబెట్ట ప్రయత్నాలు జరిగెను. గాని 2 చోట్ల నష్టం జరక్కముందే మంటలనార్పిరి.

హుబ్లీ అరెస్టులు

హుబ్లీ, సెప్టెంబరు 30:— వంతెనల పడగొట్టినందుకు 15 మందిని అరెస్టుచేసి విచారణకై సిద్దాపూరు తీసుకొనివచ్చిరి. ఈ నేరానికి మొత్తంమీద 30 మంది నరెస్టుచేసిరి. ఇంకా విచారించుచున్నారు. లామింగ్టను హైస్కూలుకు నిప్పుపెట్ట ప్రయత్నించినందుకు నిన్న యిద్దరు విద్యార్థులను అరెస్టుచేసిరి.

బెల్గాంజిల్లా హుల్లే గ్రామపంచాయతీ సభ్యులు రాజీనామాల నిచ్చినట్లు తెలిసినది.

పోలాపూరులో ప్రేలుళ్లు

పోలాపూరు, అక్టోబరు 1:— పోలాపూరులో ఆదివారం సోమవారం మంగళవారం గూడా బాంబులు ప్రేలినట్లు తెలిసినది, ఇంట్లాంటివి మొత్తం 10 జరిగినవి. ఇందుమూలంగా ఒకరు చనిపోయిరి పదిమందికి గాయాలు తగిలెను. నరసింగరాజ మిల్లులలో నుంగళవారంనాడు పోలీసువారు బద్దలుగాని బాంబును పట్టుకొనిరి.

ధార్వారు స్త్రీకి శిక్ష

ధార్వారు, సెప్టెంబరు 30:— స్కూళ్లవద్ద కాలేజీలవద్ద పికిటింగుచేసినందుకు ఇండిరా నారాయణరావులో ఖండేకుమారికి 500/-రూ॥ల జరిమానా విధించిరి. అది చెల్లించకున్న మూడుసామానులు శిక్ష ఒక బాలుడు ఆక్షేపణీయకర పత్రాలు పంచినందుకు ఆరుమాసాలు శిక్ష విధించిరి.

బెంగాలురాష్ట్రం

మిడ్నపూరు అల్లరులు - పోలీసుకాల్పులు

బంలుకు (మిడ్నపూరు) సెప్టెంబరు 30:— నిన్న పట్నంలో అల్లరులు చేయవచ్చిన వారిని చెదరగొట్టటానికి మూడు చోట్ల పోలీసువారు తుపాకుల గాల్పవలసివచ్చెను. అందువల్ల ఆర్గురు చనిపోయినట్లు చాలా మందికి గాయాలు తగిలినట్లు తెలిసినది.

ఈ జన మంతా కాంగ్రెసు పతాకలు గరించి అరుస్తూ ఊరేగింపుతో పట్నంలోకి అనేకదారుల ప్రవేశింప ప్రయత్నించిరి. ఒకే ఆవరణంలో ఉన్న ప్రభుత్వకార్యాలయాలమీద పోలీసుస్టేషనుమీద బడి తలపెట్టటానికి వీరంతా వస్తున్నట్లు అధికారులకు తెలిసెను. ఆ గుంపు పొమ్మంటే పోలేదు. లాఠీచార్జి చేసినా ప్రయోజనం లేకపోగా తుపాకులు గాల్చిరి. సివిలు కోర్టు కాంపౌండు వాకిలివద్ద, టంలుకు పోలీసుస్టేషను దగ్గర, పట్నంమధ్య శంకరవంతెనవద్ద కాల్చిరి. దాంతో గుంపు చెదరిపోయెను.

నిన్న సాయంత్రము మహిషదళవద్ద పోలీసులు తుపాకులు కాల్పవలసి వచ్చినట్లు తెలిసినది. ఆగుంపు ఆరాత్రి మహిషదళ పోలీసుస్టేషను తగలబెట్టినట్లు తెలిసినది.

పంచికురనుంచి నార్పటుకుపోయే జిల్లా బోర్డురోడ్డు అనేకచోట్ల బద్దలు కొట్టినట్లు, అనేకరకాల అడ్డువేసి ఆదారిని యేమిన్నీ రాకపోకలు జరక్కుండాచేసినట్లు మరో వార్త తెలిసింది. కొన్నిచోట టెలిగ్రాఫు టెలిఫోను తీగలను కోసేసిరి. మిడ్నపూరు జిల్లామేజస్ట్రేటు, పోలీసు సూపరింటెండెంటు అక్కడున్నారు. రోడ్డుమరమ్మతు యేర్పాట్లు చేయుచున్నారు.

కలకత్తాలో సోదాలు

కలకత్తా, అక్టోబరు 1:— సెప్టెంబరు 29 రాత్రి 24 పరగణాలలో యెక్కడో మూడు టెలిఫోను తీగలను కొందరు కత్తిరించినట్లు తెలిసినది. పోలీసులు విచారించుచున్నారు.

ఈ ఉదయాన్నే స్పెషలు బ్రాంచి పోలీసువారు నాలుగు చోట్ల సోదాచేసిరి. ఇండియా డిఫెన్సు రూల్సుకింద ముగ్గురిని పట్టుకొనిరి. వారిలో ఒకరిని జెయిలుకు డిటెన్షనుకు పంపిరి.

పూరిండ్లకు నిప్పు

బర్డ్వాను, అక్టోబరు 1:— బర్డ్వానుకు 16 మైళ్ల దూరంలో మెయిరీ వద్ద ఉన్న జిల్లాబోర్డు బంగళా ఆవరణలో కాందిశీకసహాయార్థం వేసిన పూరియిండ్లను నిన్నరాత్రి తగులబెట్టినట్లు తెలిసినది. ఈ సందర్భంలో నల్గురను అరెస్టుచేసిరి.

ఒక హెడ్ మాస్టరు అరెస్టు

ఢాకా, అక్టోబరు 1:— మున్షీగంజి సబ్‌డివిజనులో కమలా హైస్కూలు హెడ్ మాస్టరు ప్రమథనాథ దాసగుప్తగారు నిషిద్ధసభ కధ్యక్షతవహించినందుకు అరెస్టుచేసి రిమాండులో నుంచిరి. జామీనీయలేదు.

72 యేండ్లవాని అరెస్టు

విక్రమపూరు బాజితపూరిని కాపురస్థుడగు ఒక 72 యేండ్లవానిని ఇండియా డిఫెన్సు రూల్సుకింద అరెస్టుచేసినట్లున్న సబ్ డివిజనలు ఆఫీసరు జామీనుమీద విడుదల చేసినట్లున్ను తెలిసినది.

విద్యార్థి సంఘాధ్యక్షుని అరెస్టు

కరాచీ, అక్టోబరు 1:— సింధు విద్యార్థుల ఫెడరేషను అధ్యక్షుడు, కరాచీ విద్యార్థి సంఘాధ్యక్షుడునగు హోషు కేవలరమణి గారిని కాంగ్రెసు పనులు జేయుచున్నందుకు ఇండియా డిఫెన్సు రూల్సుకింద యీ రాత్రి అరెస్టుచేసిరి.

ఒక పోస్టుబాక్సులో ఉత్తరాలు నాశము జేయటానికి మరో ప్రయత్నం జరిగినది.

ఒరిస్సాలో అల్లరులు పోలీసు కాల్పులు

—(:)—

ఆగ్రాజిల్లా గ్రామాలపై సాముదాయిక జరిమానాలు

బీహారు పరిస్థితులు ప్రభుత్వప్రకటన

కటక్, అక్టోబరు 1:— బాసుదేవపూరులో ఏరుంవద్ద పోలీసు స్టేషనుపైబడి అల్లరిచేయ ప్రయత్నించుచున్న గుంపుపై పోలీసువారు తుపాకులు కాల్పగా 25 మంది చనిపోయినట్లు బాలసూరు వార్త తెలుపుచున్నది.

సెప్టెంబరు 28 నాడు ఖైరాలో పోలీసువారు తుపాకుల పేల్చగా యిద్దరు చనిపోయినట్లు మరొకవార్త. ఖైరా నీల్గిరిసంస్థానం సరిహద్దులో ఉన్నది. అక్కడే ఈ మధ్య అల్లరులు జరిగింది. పోలీసువారు 2 సార్లు తుపాకుల గాల్పవలసివచ్చెను. మొదట పోలీసువారు ఒకరిని అరెస్టుచేయటానికి నిప్పంటించటానికి జనంరాగా కాల్చిరి. ఆ రోజే అరెస్టుచేసిన 15 మందిని తప్పించటానికి ఒక గుంపురాగా వారిపై కాల్పవలసివచ్చెను.

కోర్టులో అల్లరి

సెప్టెంబరు 30 తేదీని 17 మంది సదరు సబుడివిజనలు మేజస్ట్రేటుకోర్టులోకి దొడ్డివాకిలినుంచిపోయి అల్లరిచేసినట్లు బాలసూరు వార్త వచ్చినది. వారు మేజస్ట్రేటుకు పూలహారం వేసి ఉద్యోగానికి రాజీనామా నీయవలసిందిగా కోరిరట. తరువాత కొన్ని రికార్డులను చింపివేసిరి. ఒక పోలీసు కానిస్టేబిలు అడ్డురాగా అతనితలపాగాను చించివేసిరి. వారి నందరిని అరెస్టుచేసిరి. మర్నాడు మేజస్ట్రేటు విచారించి శిక్ష విధించెను.

సం. రాష్ట్రములు:

ఆగ్రాజిల్లాపై సాముదాయిక జరిమానాలు

లక్నో, అక్టోబరు 1:— ఆగ్రాజిల్లాలో 22 గ్రామవాస్తవ్యుల మీద 21,745/ రూ॥లు సాముదాయిక జరిమానాను విధించుచు గవర్నరుగారు దుత్తరువు చేసిరి.

అలహాబాదులో నిన్నరాత్రి ఒకయింట్లో చేరి అది కాంగ్రెసుఆజ్ఞ అంటూ కాంగ్రెసు కేకలు వేస్తూన్నందుకు పదిమందిని అరెస్టు చేసిరి.

రామలీల ఉత్సవాలసందర్భంలో అల్లరులు జరుగుతయ్యని కాశీజిల్లామేజస్ట్రేటు కాశీ మునిసిపలు సరిహద్దులలో నవంబరు 1 వ తేదీ ఉదయం 6 వరకు క్రి॥ ప్రా॥ కో. 144 సెక్షను అమలులో నుండునట్లు ఉత్తరువుచేస్తూ జనసామాన్యం లాటీలు, కష్టులు, కత్తులు మొదలైనవి ధరించరాదని నిషేధించిరి.

బీహారు రాష్ట్రం:

ప్రభుత్వ ప్రకటన

పాట్నా, అక్టోబరు 1:— ప్రభుత్వమువారొక ప్రకటన జేయుచు రాకపోకల మార్గముల రక్షణకై ప్రజల సహకారమును బొందుటకు 17 రోజులు పలమావుజిల్లాలో ప్రచారము చేసినట్లు తెల్పుచున్నారు.

సారావుజిల్లాలో మైర్వాలో సెప్టెంబరు 22 నుంచి సైనికులను పంపివేసిరి. 25 అర్ధరాత్రి పాక్రోగ్రామం ప్రజలు యేదో శబ్దం విని పోగా రైలులైను పాడుచేయ ప్రయత్నిస్తున్నట్లు కనుగొని 6. గ్రామీయులు రాగానే వారు పారిపోయిరి. ఎనిమిది ఫిషుప్లేట్లను, మూడు తంతి స్తంభాలను తీసి చాలాచోట్ల తంతితీగెలను తెంపినట్లు కనుగొనిరి. రైలులైను బాగుజేసి కాపలా ఉంచిరి. పోలీసువిచారణ జరుగుతున్నది.

సింగభూమి జిల్లాలో యింకను టెలిగ్రాఫు టెలిఫోను తీగలు కోయటం ఆగలేదు. మనభూమి జిల్లాలో మన్బజారు పోలీసుస్టేషను మీద సెప్టెంబరు 30 న గుంపు పదగా బలప్రయోగముచేసిరి. ఒకరు చనిపోయిరి. యిద్దరికి గాయాలు తగిలెను.

పంతాలు పరగణాలలో సెప్టెంబరు 27 న ఇ. బి. ఆర్ లైనుమీద రైల్వేలైను పెడగొట్టిరి. తంతితీగలు తెంపిరి. పాకూబాదు జిల్లాలో సెప్టెంబరు 28 న కోర్టులవద్ద నినాదాలు చేసినందుకు నల్గురను అరెస్టుచేసిరి.

బెంగుళూరులో సభల నిషేధము

బెంగుళూరు, సెప్టెంబరు 30:— బెంగుళూరు సివిలు మిలిటరీ స్టేషను కలెక్టరు జిల్లా మేజిస్ట్రేటు నేటి నుండి మరో మాసము వరకు అ. భా. కాం. సంఘము అంగీకరించిన శాసనోల్లంఘన సందర్భంలో స్టేషను యేరియాలో సభల ఊరేగింపులు జరుపరాదని ఉత్తరువు చేసిరి. (అ. ప్రె.)

వార్ధాగంజి, అక్టోబరు 1:— సేవాగ్రాం ఆశ్రమం మానేజరును, టానకీ, ఖాదీభాండారు దుకాణాలతో సంబంధంగల యిద్దరిని అరెస్టుచేసి డిటెన్షనులో నుంచిరి.

ఉచితము
ఆర్టుఫోటో ఆల్బం
5 అణాలు పోస్టేజి స్టాంపులు పంపితే, వలపించు పోజులలో తీసిన, అందమైన ఫ్రెంచియువతుల, ఆర్టు ఫోటోలు పంపబడును. వాటితో ఉచితముగా ఒక ఆల్బంకూడా పంపబడును. ఆల్బంలు చాలా కొద్దిగానే వున్నయి. ఇప్పుడే ఆర్డరివ్వండి. లేకుంటే ఆశాభంగం కలుగుతుంది. 8 (2.85)
LONDON COMMERCIAL CO. P.B. 165 (A.D.M) Lahore (India)



చర్మవ్యాధులకు ప్రపంచమున గొప్ప ఔషధము
జాంబక్, యెక్జిమా, కురుపులు వగైరాలను పారద్రోలును.
చర్మవ్యాధులు గాయములను మాన్పుటకు జాంబక్ ప్రపంచములో అమోఘమైన మందు. ఈ ఆయింటుమెంటును కత్తిగాట్లమీద గాని లేక వ్రణములమీద గాని రాచిన, సుఖముగాను త్వరగాను మాన్పును. జాంబక్‌లోని విలువైన మూలికలనూనెలు త్వరగా రక్తనాణములలోనికి యింకి బాధను రక్తము కారుటను మాన్పును. జాంబక్ గాయమును మచ్చలేకుండా మాన్పును. జాంబక్ ఆయింట్‌మెంటు రు 1/- లేక రు 2-4-0. జాంబక్ సబ్బు రు 1/- జాంబక్ పౌడరు రు 1/-.
ఏజంట్లు:— మెసర్సు దాదా అండ్ కో., పి. టి. మద్రాసు.
ఎల్లప్పుడు జాంబక్‌నే వాడుడు.
ZAM-BUK
ఇంటులో జంతువుల క్రొవ్వు లేదు.

ఇది మీ చర్మమునకు చల్లదనము నొసగి రేగకుండునట్లు చేయును
చర్మము రేగిపోకుండునట్లు చేసికొనుటకు అవకాశమున్నప్పుడు ఎందులకు అవస్థపడవలెను? కూటికూరటాల్కం పౌడరు "Cuticura Talcam Powder" వాడుటవలన కలుగు సుఖమును చేలకొలది స్త్రీలు తెలిసికొనియున్నారు. అతి సున్నితమైన చర్మమునుకూడ అది మృదువుపరచును. కూటికూర టాల్కం "Cuticura Talcum" ప్రత్యేకపద్ధతి ననుసరించితే యూరుచేయబడినది. దానిలో వైద్యసంబంధమగు చమురులు చేరియున్నవి. సామాన్యరకము "ఫేస్ పౌడర్లకంటె చర్మమునకు దానివలన యెక్కువ చల్లదనము, సుఖము కలుగును. చర్మము రేగినచోట దానిని కొంచెము చల్లుము. వెంటనే చల్లదనము కలుగును. అది చెమటలలో యింకిన పిమ్మట చల్లదనము, ఆనందము కలుగును. స్త్రీలందరు దాని సువాసనను మెచ్చుకొనుచున్నారు.
కూటికూర Cuticura డబ్బాను నేడే కొనుడు! మీ కుటుంబములో అందరికి అది అమూల్యమైనది.
అందరు కెమిస్టులవద్దను, బజారులలోను దొరకును
కూటికూర టాల్కం పౌడరు
CUTICURA TALCUM POWDER

బెంగాల్ నాగపూర్ రైల్వే కంపెనీ, లిమిటెడ్.
(ఇంగ్లాండులో స్థాపితం.)
నోటీసు
పూజా శెలవు ప్రయాణము
రైళ్ల సర్వీసు తగ్గింపబడినదని ప్రజలకు జ్ఞాపకం చేయడమయినది.
పూజా శెలవులలో అదనం రైళ్లు నడుపబడవు. శెలవు దినములలో ప్రయాణము చేయుటకు సదుపాయములు చేయబడవు.
కాబట్టి పూజా శెలవులలో ప్రయాణము చేయుటకు స్థలము మితముగా నుండును.
తప్పనిసరియైననే గాని పూజా శెలవులలో, మీ శ్రేయానికే ప్రయాణము చేయకుడు.
కమ్యూనియల్ ట్రాఫిక్ మానేజరు.

కొలంబియా రికార్డులలో వినండి



టి.సూర్యకుమారి

పాడినవి భువనవాణి పిక్చర్సు

వనబంధు

టాకీ గీతములు

GE 6040-6041 6042

సరస్వతీ స్టోర్సు, మద్రాసు

త్యాగరాజునే విడుదల

నడుపుబుట్టనటులు నవ్వించే హాస్యశృంగార రసములతో నిండిన తమిళ చిత్రరాజము

నాపెళ్ళాం

నటీనటులు K.సారంగపాణి..K.మహాదేవన్ K.R.చెల్లం....M.K.మీనలోచని

డైరెక్టరు:- సుందరరావు నడ్కర్ణీ

భూకైలాస్ నిర్మించిన ప్రగతి స్టూడియోలో తయారు

ఫేమస్ టాకీ డిస్ట్రిబ్యూటర్సు మదరాసు-బెజవాడ

డాక్టర్ కుందన్‌లాల్ ఖెటాల్స్

నారీనా రు. 2-8-0

గుణంలేని బుజువుపరిస్తే రు. 100/-లు బహుమతి ఆడవారకు మగ లేక ఆడ సంతానం కలుగక పోయినా తప్పకుండా మగ శిశువు కల్గుతాడు గర్భధారణకు 2,3 నెలల మధ్య తీసుకోవలెను. d (2-65)

KHETAL PHARMACY., 200, FARIDKOTE. (Pb)

ఇండియన్ ముమీటోన్ న్యూస్

దేశీయ వార్తలను ఫిలిం తీయటానికి గాను ఇండియన్ ముమీటోన్ న్యూస్ అనే కంపెనీ ఒకటి బొంబాయిలో స్థాపింప బడింది. ఇండియాలో అతి ముఖ్యమయిన 6 కేంద్రాలలో ఈ కంపెనీవారు స్వంత కెమిరా యూనిట్లను స్థాపించి ముఖ్య విశేషాలన్నిటిని అతి శీఘ్రముగ ఫిలిం తీయించి న్యూస్‌రీల్సును దేశమంతటా ప్రదర్శించెదరు. ఈ రీల్సు తెలుగు, అరవము, హిందీ, బెంగాలీ వ్యాఖ్యానములతో విడుదల చేయబడును. మొదటిరీలు ఇప్పుడు మద్రాసు, బ్రాడ్వేటాకీసులో ప్రదర్శింపబడుచున్నది.

INDIAN MOVITONE NEWS

ఇదిగో గొప్పవార్త!

ఇండియాలో యిదే మొదటిసారి చూపించబడుతోంది

ఇండియావార్తలు ఉన్నదివున్నట్లు చిత్రాలలో చూడండి

విస్పష్టమైనవి - రూడిమైనవి - యథార్థమైనవి

ఇండియన్ ముమీటోన్ న్యూస్

వారిచే తయారుచేయబడినది

6 నురు కెమిరా నిపుణులు ఇండియా అంతటా ఎప్పటికప్పుడు జరుగుతూన్న విశేషాలను అతి చురుకుగా ఫోటోలు తీస్తున్నారు. ఈ దేశములో మూల మూలల నుండి పారిశ్రామిక రాజకీయ, సాంఘిక, మత, వ్యాయామ విషయాలు చూపబడును.

ఇండియన్ బ్యాక్ గ్రౌండు సంగీతంతో ఆరవము, తెలుగు, హిందీ, బెంగాలీలలో వ్యాఖ్యానములు.

వివరములకు:

ఇండియన్ ముమీటోన్ న్యూస్, 10, మౌంటురోడ్, మద్రాసు.

న్యూ గ్లోబ్ New Globe

1942 అక్టోబరు 4 ఆదివారం ఉదయం ప్రదర్శనం 10 గంటలకు

20th శెంచరీ ఫాక్సు

BETTY GRABLE
Victor MATURE
Carole LANDIS

నటించిన

I WAKE UP SCREAMING

క్రొత్త మూవిటోన్ యుద్ధవార్తలు

అన్నిరకముల యుద్ధసరఫరాలు

మెడిటరేనియన్ మధ్యప్రాచ్యమునుండా రష్యాకు పోవుట

మరియు

HEALTH IN WAY (F. A. B.) గూడ చూపబడును.

ROXY రాక్సీ

ప్రతిరోజు 3 ఆటలు గం 3-30, 6-30, 9-30 అవు

4-10-42 ఆదివారం ఉదయం ప్రదర్శనం

DOROTHY LAMOUR

నటించిన

ALOMA OF THE SOUTH SEAS

రంగుల చిత్రము

తగ్గింపు రేట్లు:-రు. 1-12, 1-2.

స్టాల్సు అ. 12, 4, 6, 4½.

మహాఖిండార్థికలేహ్యం

అజీర్ణము పైత్యము వాంతులు మొదలైనవాటిని హరించి జీర్ణశక్తినికలిగించును. 15తులడబ్బి రు 1 వి. పి. రు 0-7-0 పి. ఓ. ఏ. అందు కంపెనీ. ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

వసంతకుసుమాకరము

రసాయనముప్రమేహరోగములకుమంచిది. తు 1 కి రూ 30.

ఆర్షరసాయనశాల, ముక్త్యాల

గాంధిజయంతి ఉత్సవ నిషేధం

బందరు, దివి తాలూకాలలో 144 సెక్షను ఉత్తరువు

ఆంధ్రదేశంలో అరెస్టులు - శిక్షలు

(మా విలేఖరుల వద్దనుండి)

మచిలీపట్నం, అక్టోబరు 2:—

గాంధిజయంతి ఉత్సవాలు శాసనోల్లంఘనోద్యమం సందర్భంలో జరిగేసభలు ఊరేగింపులు ఉత్సవాలు మూలంగా శాంతిభంగం కలుగునన్నిన్ని అల్లరులు దొమ్మీలు జరుగుననిన్ని భయముతో బందరు సబ డివిజనలు మేజస్ట్రేటుగారు నేటినుండి రెండుమాసముల వరకు బందరు దివితాలూకాలలో నెట్టిసభలు ఉత్సవములు, ఊరేగింపులు ప్రచారము జరుగరాదని క్రి. ప్రొ. కో. 144 సెక్షనుక్రింద నిషేధపు టుత్తరవులను జేసిరి. గాంధిజయంతి ఉత్సవములు నిషేధింపబడినవి.

శ్రీ ముట్నూరి కృష్ణారావుగారు నూజివీడు పంపబడుట

బందరు, అక్టోబరు 1:—

బందరులో నిన్న అరెస్టుచేయబడి స్థానిక సబుజైలులో నుంచబడిన శ్రీ ముట్నూరి కృష్ణారావుగారిని ఈ రోజు వుదయం నూజివీడు సబుజైలుకు పంపిరి. శ్రీ కృష్ణారావుగారిని రామరాజు పట్టాభిరామారావుగారిని ఇండియా డిఫెన్సుచట్టం 129 (1) సెక్షన్ క్రింద అరెస్టుచేసిరి. వీరిని డిటెన్యూలుగా పంపెదరని తెలియుచున్నది.

శ్రీ చెలసాని నాగభూషణం అరెస్టు

గుడివాడ, అక్టోబరు 1:—

కవుతరము పోలీసు సబుఇన్‌స్పెక్టరుగారు గుడివాడ పోలీసు సర్కిలు ఇన్‌స్పెక్టరుగారు అంగలూరు గ్రామముపోయి చెలసాని నాగభూషణముఅనే ఆయనను అరెస్టుచేసిరి.

చవటపల్లిలో 23 వ అరెస్టు

గుడివాడ పోలీసు ఇన్‌స్పెక్టరుగారు మొన్నరాత్రి చవుటపల్లి గ్రామమునకు తమ సిబ్బందితోపోయి 23 గురిని అరెస్టు చేసిరి. వీరిని ఇండియా రక్షణ చట్టముల క్రింద అరెస్టుచేసినట్లు తెలియుచున్నది.

బెజవాడలో అరెస్టులు

బెజవాడ, అక్టోబరు 1:—

బెజవాడ నగర కాంగ్రెసు సంఘ కార్యదర్శి మునిసిపల్ కౌన్సిలరు కార్మిక నాయకులునగు వైపిళ్ళ అప్పలస్వామి పాత్రుడుగారిని గతరాత్రి పోలీసువారు అరెస్టుచేసిరి. పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘ మేనేజరు శీతంరాజు సుబ్బారావుగారిని ఈ రోజున అరెస్టు చేసిరి. వీరినందరిని బొనుస్టేషనులో వుంచిరి.

హైస్కూలు భవనం తగులబెట్ట ప్రయత్నం

బెజవాడ, సెప్టెంబరు 30:—

పునాదిపాడుబోర్డు హైస్కూలు తగలపెట్టిరను సందర్భమున ఆ స్కూలు లైబ్రెరియను యార్లగడ్డ మధుసూదనరావుగారిని పోలవరపు జగన్నాథంగారిని అనుముల శేషగిరిరావుగారిని కుమారస్వామిగారిని అరస్టుచేసి రిమాండునందు వుంచిరని తెలియుచున్నది. మరియు ఈ పాఠశాలవారు డిస్‌మిస్ చేయబడిరని తెలియుచున్నది.

నందిగామలో అరెస్టులు

బెజవాడ, సెప్టెంబరు 30:—

కాంగ్రెసు వర్కర్లు అను నందిగామ తాలూకావారు బండి ముత్తయ్య, అడుసుమిల్లి కోటయ్యగార్లు గ్రామాలలో నుంచి వచ్చుచుండగా కొనరవద్దకంచుచర్ల పోలీసువారు అరెస్టుచేసి నందిగామ సబు జైలులో నుంచిరని తెలియుచున్నది.

రేపల్లెలో అరెస్టులు

సెప్టెంబరు 30:— ఇండియా డిఫెన్సు యాక్టుక్రింద శ్రీ వినకోట పోతరాజుగారిని (రేపల్లె) స్థానిక పోలీసువారు అరెస్టుచేసిరి. మరియు శ్రీ రామడుగు నాంచారయ్యశాస్త్రి, జల్లూరి కనకసత్యనారాయణ, మన్నె జగపతిరావు కస్తూరి కుటుంబరావు, ఘంటా సీతారామయ్య, ఘంటా నరసింహారావుగార్లు ఇచ్చట సబుజైలులో వున్నారు.

సంగం జాగర్లమూడి కేసు

గుంటూరు, సెప్టెంబర్ 30:—

శ్రీయుత కే. కేశవరావు నాయుడుగారు సబ్ డివిజనలు మేజస్ట్రేటు, గుంటూరు సంగము జాగర్లమూడి రయిల్వే స్టేషను భవనము ఆగస్టు 13 వ తేదీన 12 మంది ముద్దాయిలు కాల్చినారని పోలీసువారు ఇండియా రక్షణచట్టము రూలు 35 క్రింద దాఖలుచేసిన చార్జిషీటుపై విచారణ జరుపుచు కే. నారాయణ, టి. వెంకటరామయ్యయం. వెంకటరామయ్యగార్లు నిర్దోషులని వారిని విడవలివేసి, మిగత 9మంది ముద్దాయిలపై రూలు 35 క్రింద (ఇండియారక్షణ చట్టము) కేసు విచారించుచున్నారు.

కడవకుదురులో లూటీనివారణ

చీరాల, అక్టోబర్ 1:—

కడవకుదురు గ్రామంలో మొన్నరాత్రి లూటీ జరుగునని టెల్లిఫోనులో యిక్కడికి కబురురాగా యిక్కడ మకాంచేసియున్న బాపట్ల పోలీసు సర్కిల్ యిన్‌స్పెక్టరుగారు ఈ వూరి సబ్ మేజస్ట్రీటుగారు ఆయుధులను రిజర్వుపోలీసు దళమును తీసుకొని కడవకుదురు గ్రామం వెళ్లి అక్కడ జరుగనున్న లూటింగు నివారించినట్లు తెలియుచున్నది. పైసందర్భములో పోలీసువారు సి. పి. సి. 151 సెక్షను క్రింద ఆ వూరివారిని యిద్దరిని అరెస్టుచేసి నిన్న బాపట్ల సబ్ జయిలుకు రిమాండుకై పంపిరి.

ఆనకాపల్లిలో అరెస్టులు

అక్టోబరు 1:—స్థానిక కాంగ్రెస్ నాయకులు శ్రీ కోరుకొండ బుచ్చిరాజుగారి కుమారుడు శ్రీ సుబ్బరాజుగారు ఉద్యోగులకు క్విట్ ఇండియా వుత్తరములు వ్రాసిన నేరమునకు డిఫెన్సు నిబంధనము ప్రకారము తే 29 దీని అరెస్టుచేసిరి. తే 30 దీని విశాఖపట్నం డివిజనల్ ఆఫీసరువారి యెదుట విచారణ నిమిత్తం అక్టోబరు 2 తేదీ వాయిదా వేసిరి.

లాటీ ఛార్జి

సెప్టెంబరు 30 సాయంకాలము ఆనకాపల్లి గాంధీ మార్కెట్టులో శ్రీ జె. యస్ ఆర్. మూర్తిగారు జాతీయగీతములు పాడి ప్రస్తుత పరిస్థితులనుగురించి ఉపన్యసించుచుండగా, పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టరు సబ్ యిన్స్పెక్టరుగారలు అరెస్టుగావించిరి. క్షణమే సభలోవున్న ప్రజలపయి పోలీసువారు లాటీఛార్జీ గావించిరి. ప్రజలు గాభరాపడి వకరిపయి నొకరు పడుటచే కొందరికి దెబ్బలుతగిలెను.

అందరికి ఆశాభంగము

(1-వ పేజి తరువాయి)

తిక్కిన అన్ని విషయములను గురించియు జాతీయ ప్రభుత్వమునకు సంపూర్ణాధికారముండవలెను. ఈ ప్రభుత్వమొక మంత్రివర్గముగా భావించబడవలెను. సాధారణముగా యీ ప్రభుత్వమువారి నిర్ణయములకు గవర్నరుజనరలు బద్ధుడుగా వుండవలెను.

ఇటువంటి ప్రభుత్వము నేర్పరుచుటను గురించి దేశంలో అన్ని పార్టీలవారును కలిసి ఆలోచించవలెను. అందు నిమిత్తము కాంగ్రెసువారును దొరతనమువారును కూడా తమ పద్ధతులను మార్చుకోవలెను. కాంగ్రెసువారి తీర్మానం ప్రకారం ప్రారంభించబడిన సమష్టి సత్యాగ్రహమును కాంగ్రెసువారు నిలిపివేయవలెను. కాంగ్రెసు నాయకుల నందరినీ దొరతనంవారు వదలివేయవలెను.

భారతీయులపైని తమకు సంపూర్ణమైన నమ్మకమున్నదనిన్ని నిజమైన ప్రభుత్వాధికారమును ప్రజలకు వశపరుస్తామనిన్ని బ్రిటను దొరతనమువారు వెంటనే ప్రకటించడంవల్లనే భారతీయులందరును మనఃపూర్వకముగా మిత్రమండలివారి కధికమైన సహాయంచేస్తారు గాని యితర దేశాలనుంచి సైన్యములనధికముగా యిండియాకు తీసుకొని రావడమువల్ల అధికముగా సహాయము జెయ్యరు.

అత్యాచారముల గూర్చి విచారణ అవసరం

అల్లరుల నడపటలో పోలీసు మిలిటరీ శాఖలవారు జరిపిన అత్యాచారములకు సంబంధించిన వార్తలు పత్రికలలో ప్రకటించబడకుండా వుండుటకు యిండియా దొరతనమువారు చాలా వుత్తరువులను చేశారు గాని వీటినిగురించిన ప్రమాదకరములైన వార్తలు ప్రజలకు తెలుస్తూనే వున్నాయి. గనక వీటినిగురించి విచారణ జరుపుట ప్రథమ కర్తవ్యమై వున్నది. గనక వీటిని గురించి విచారించుటకు ఒక నిష్పాక్షికమైన విచారణ సంఘమును దొరతనమువారు వెంటనే నేర్పరచవలెను.

(అ. ప్రె.)

విజయదశమికి తెనుగుతెరకు వినూతనాలంకార చిత్రం!!



తారాగణమండలి

కన్నాంబ
సి. ఎస్. ఆర్
రామకృష్ణశాస్త్రి
బళ్లారి లలిత
పద్మావతీదేవి
ఆరణి
కె. వి. సుబ్బారావు
వెంకటచలం
జె. శేషగిరి
మొదలయినవారు

శ్రీ రాజరాజేశ్వరీ వారి

సుమతి

అక్టోబరు 19-వ తేది

పదకొండు కేంద్రాలలో

బ్రహ్మాండమైన విడుదల

సతీత్వధర్మాన్ని మరచిపోయి హైందవ స్త్రీసాంప్రదాయానికి కళంకం తీసుకొస్తున్న యీనాటి మగువలకు సరియైన మార్గాన్ని చూపి సంసార రంగంలో ఆశాజ్యోతిని వెల్గించే సముజ్వలచిత్రం.

: దర్శకుడు :

కడారు నాగభూషణం

విడుదల కేంద్రాలు :

శ్రీదుర్గాకళామందిరం—బెజవాడ
బృందావన టాకీస్ — బందరు
శ్రీసరస్వతీ టాకీస్ — గుంటూరు
శ్రీసత్యనారాయణ టాకీస్— తెనాలి
జయా టాకీస్ — రాజమండ్రి
క్రౌన్ టాకీస్ — కాకినాడ
శ్రీరామకృష్ణ టాకీస్ — ఏలూరు
శ్రీకృష్ణ సినిమా — విజయనగరం
రాజేశ్వరీ టాకీస్ — సికింద్రాబాదు
శ్రీవినాయక సినిమా — నెల్లూరు
సాగర్ టాకీస్ — బెంగుళూరు

SOLE PROPRIETORS

SARASWATI TALKIES LIMITED,

HEAD OFFICE :— BEZWADA.

BRANCH :— Gandhinagar, BANGALORE CITY.

కదలుచున్న పండ్లను గట్టిపరచి, నల్లబడి పాడయినపండ్లను తెల్లపరచి

రక్తస్రావము నాపి - నోటి దుర్గంధమును - చీము జిగురు పెడలించి - పైయోరియావ్యాధిని నాశనము చేయగల ఔషధరాజము

బాలాండన్ డిపోవారి

"భాస్కర్ బిట్టర్స్"

వందలకొలది జనులచేత మిక్కిలి ప్రశంసింపబడుచున్నది

అనేక సంవత్సరములు కృషిచేసి తుదకు సంపాదింపబడిన యీ ఔషధరాజముకొరకు నేడే వ్రాయుడు.

సీసా I-కి పోస్టేజి సహా రు. 2-4-0. 3 సీసాలు ఒకేసారి ఆర్డరు రు. 6-0-0.

డిస్ట్రిబ్యూటర్సు:—

జగదీశ్ అండ్ కంపెనీ, కాకినాడ.

శ్రీ రామా టాకీస్, బెజవాడ

తమ థియేటరునకు

సెలోటాక్సు - సౌండు ప్రూఫ్ యంత్రము అమర్చుటకుగాను

1942 సం॥ అక్టోబరు 6-వ తేదీ లగాయతు 8-వ తేదీ వరకును

రెండుదినములు సహా ప్రదర్శనములు నిల్పివేయబడునని ప్రకటించుచున్నారు

తర్వాత వెంటనే 1942 అక్టోబరు 9-వ తేదీన

జెమిని "నందనారు"

విడుదల అవుతుందని సంతోషపూర్వముగా తెలుపుచున్నారు

మద్రాసులో కాలేజీవిద్యార్థుల సమ్మెకట్టు

మదరాసు, అక్టోబరు 2:—

నేడు గాంధి జన్మదినము. మదరాసు మెడికలుకాలేజీ, స్టాన్లీ మెడికలుకాలేజీ విద్యార్థులు సమ్మెకట్టిరి. ముస్లిము చిహ్నమగు అర్ధచంద్ర గుర్తు ముద్రవేసిన చిన్న త్రివర్ణ జాతీయపతాకములు భుజాలధరించి జట్లుజట్లుగా తిరుగుచున్నారు.

తాంబరం క్రిస్టియనుకాలేజీ ప్రిన్సిపాలుగారు నేడు సెలవొసంగి యింకో శనివారం పనిచేయుచుటకు నిశ్చయించెను. 10 గం. విద్యార్థులందరు హాస్టలునద్ద చినూ వేశమయి లీగ-కాంగ్రెసు పతాకములు కలిసి ఒకే ధ్వజాన ఎగురవేసిరి. సాయంకాలం 5 గం. యూనిటీసభలో సి. రాజగోపాలాచారిగారు మాట్లాడనున్నారు.

ఐదవ ఆఖరువారము

నీనా & పృథ్వీరాజ్

నటించిన

ఏక్-రాత్

★ స్టోర్ లో ★

అక్టోబరు 9 నుండి ★ బాంబే టాకీస్ ★ బసంత్

మదరాసు, అక్టోబరు 2:—

హెచ్. సి. పాఫువస్తుగారు, ప్రెసిడెన్సీ కాలేజి ప్రిన్సిపాలు అక్టోబరు 6 తేదీ నుండి 5 నెలలు సెలవొసంగబడిరి.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.